ఆదివారం
ప్రజాశక్తి
అక్టోబర్ 24, 2004

आज तक
सबसे तेज
India's no.1 news channel
AajTak.com
The Nation's Best News Channel

కథా నిలయం
శ్రీకాకుళం

जागरण

వార్తా ఛానళ్ళ వెల్లువ

Z NEWS

హ్యాపీ బర్త్‌డే

(24-10-2004 నుంచి
30-10-2004 వరకు)

ఎస్.ఎ.పాషా
1సం॥, 24.10.2003
షబాన-లాయక్ పాషా
వేములవాడ-కరీంనగర్

ఎస్. ఇల్జా
7సం॥, 24.10.1997
షబాన-లాయక్ పాషా
వేములవాడ-కరీంనగర్

హరిణి
1సం॥,25.10.2003
వనిత-మునిరాజ
ఎస్.వి.నగర్-తిరుపతి

తస్రిన్
3సం॥, 27.10.2001
ఆయిషా బేగం-అన్వర్‌పాషా
విజయవాడ

ఎమ్.కైఫ్ హుస్సేన్ షేక్
1సం॥, 25.10.2003
సాజిదా-గౌస్‌షేక్
విజయవాడ

శ్రీసాయి బ్రహ్మరాజ్
5సం॥, 28.10.1999
సుజాత-రుషేంద్రకుమార్
కనిగిరి-ప్రకాశం

సిహెచ్.సోనిత్
1సం॥, 30.10.2003
శ్రీదేవి-శ్రీనివాస్
మహారాణిపేట-విశాఖ

టి. కార్తీక్
2సం॥, 31.10.2002
శంకరయ్య-తులసి
పటాన్‌చెరు-మెదక్

జి.రాగరవళి
9సం॥, 30.10.1995
శైలజ-నరసింహారావు
ఏలూరు-ప॥గో॥

బానుప్రకాశ్‌రెడ్డి
3సం॥, అక్టోబర్-2001
శ్యామల-మధుసూదన్‌రెడ్డి
ఇబ్రాహీంపట్నం-రంగారెడ్డి

వంశీ
2సం॥, అక్టోబర్-2002
రజని-తిమ్మన్న
కోడుమూరు-కర్నూలు

జె.శ్రీనాథ్
మాణ్యమ్మ-యాదయ్య
జీనుగురాళ్ళ-మ॥నగర్

గమనిక: పదేళ్ళ వయస్సు వరకు గల చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన రోజుకు 20 రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి చిన్నారి పేరు, పుట్టినతేదీ, సంవత్సరం, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:

హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, 1-1-298/4 ,
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

రీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



జలనిధుల జాడలు

10వ తేదీ సంచికలో కవర్‌స్టోరీ వివరంగా, విశ్లేషణాత్మకంగా ఉంది. నీటి ఉపయోగాలు, దుర్వినియోగాలు, నష్టాల గురించి రచయిత వివరంగా రాశారు. నీటిని సద్వినియోగం చేసుకుంటే పంటలను పండించి తద్వారా దేశ స్వావలంబనకు తోడ్పడవచ్చు. లేకపోతే ప్రజలు తిండి దొరక్క పస్తులుండి కరువుకాటకాలతో అల్లాడిపోతారన్న వాస్తవాన్ని రచయిత చక్కగా వివరించారు. నీటిని కూడా బ్యాంక్ ఎక్కౌంటులాగా వినియోగించుకోవాలన్న ప్రొ॥సుధాకర్‌రెడ్డిగారి సూచన బాగుంది. నేలలు- రకాలు, ఫ్లోరైడ్ విషజలాలు, నకిలీ జియోలజిస్టుల చేతిలో రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు, ప్రభుత్వ బాధ్యతలు గురించి చక్కగా వివరించారు. జాగ్రత్తపడకపోతే నీటికోసం యుద్ధాలు వస్తాయని సరిగానే హెచ్చరించారు.

-వేమూరి ఆంజనేయులు, టీచర్, టి కొప్పెరపాడు, ప్రకాశం.

సంచికకే హైలైట్

జలనిధుల జాడలు సంచికకే హైలైట్. ఇప్పుడు నీటికోసం రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల పంపకాల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. నీటిజాడలు ఎలా కనుగొంటారో, బోర్ వేయడానికి ముందు రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రచయిత చక్కగా వివరించారు. ఆరోగ్యం పేజీలో 'నోటి దుర్వాసన-నివారణ' చదివాం. మా స్కూల్లో పిల్లలకు చదివి వినిపించాను.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, వరంగల్‌జిల్లా.

కళ్ళకు కట్టినట్లుంది.

కవర్‌స్టోరీ కళ్ళకు కట్టినట్లు వివరించిన తీరు బాగుంది. కేవలం మేఘమథనం ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించి సంతృప్తిచెందడమే కాకుండా సహజంగా కురిసిన వర్షపునీటిని నిలువచేసుకునే మార్గాలను అన్వేషించాలి. నీటిని జాగ్రత్తచేసుకుంటే కరువు రాకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు.

-శివాల శ్రీనివాసరావు, ఆమదాలవలస.

'ఔరా' ఆహ్లాదకరం

ఈ వారం కవర్‌స్టోరీతో పాటు 'ఔరా' శీర్షికలోని సమాచారం ఆహ్లాదకరంగా మనోరంజకాన్ని కలిగించింది.

-ఎం డి ముస్తఖీమ్, కొల్లాపూర్, మహబూబ్‌నగర్‌జిల్లా.

ఆహా! ఏమి జోస్యం?

బాలకథ 'జోస్యం' కథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. సమాజాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యల్లో మూఢనమ్మకాలొకటి. టెక్నాలజీ బాగా ఎదిగిన ఈరోజుల్లో కూడా ఉన్నత చదువులు చదివినవారుకూడా జోస్యాలను, చేతిర్రాతలను, నక్షత్రాలను, శకునం నమ్మడం వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోంది. ఇలాంటి తరుణంలో ఒక మంచి కథను అందించినందుకు కృతజ్ఞతలు.

-వడ్డెమాని మధుసూధన్, పులిగిల్ల, నల్లగొండజిల్లా.

నాగసూరి లక్ష్యం బాగుంది

సామాజిక ప్రయోజన సైన్స్ సాహిత్యమే లక్ష్యంగా ఎంచుకున్న నాగసూరి వేణుగోపాల్‌గారికి నా అభివాదాలు. రచయితగా, సాహిత్యవేత్తగా సైన్స్‌పట్ల భక్తిశ్రద్ధలున్న ఆయన మరింత రాణించాలని కోరుకుంటున్నాం.

-మేడూరి సత్యనారాయణ, ఖైరతాబాద్, హైదరాబాద్.

కవిత బాగుంది

'మనసు దిటం చేసుకో' కవిత రైతు పరిస్థితి తెలియజేస్తోంది. నీరులేక పంటలు పండక కరెంటులేక రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్న దైన్యస్థితికి ఈ కవిత అద్దం పట్టింది. కవర్‌స్టోరీ జలనిధుల జాడలు కూడా బాగుంది.

-నాయుడు రమణ, బొబ్బిలి.

కార్టూన్‌లు బాగున్నాయి

కార్టూన్ కదంబంలో మైనస్ కన్నా బాబు బెటర్ అన్న కార్టూన్ బాగుంది. పత్రికలోని విషయాలన్నీ ఒకదానికొకటి పోటీపడి యావత్ పాఠకలోకాన్ని ఆలోచింపజేస్తున్నాయి. జలనిధుల జాడల గురించి కవర్‌స్టోరీ ఆలోచింపజేసింది. మతసామరస్యంపై గణపతిబప్పా మోరియా కథ చక్కగా ఉంది.

-శిరిపురపు రామకోటేశ్వరరావు, ఎనికేపాడు, విజయవాడ రూరల్



మనలో మాట

నాటక ఫలితాలు...

తమరు నాటకాభిమానులే కావచ్చు!

నాటకాలను విరివిగా చూస్తుండవచ్చు!

న్యాయనిర్ణేతగా వెళ్ళేరో లేదో గాని –

ఆ పదవి గొప్ప హోదాగా వుంటుంది!

న్యాయ నిర్ణేతకు విడిది సౌకర్యం ప్రత్యేకంగా వుంటుంది. అది ఎంతో మహత్తరంగా వుంటుంది. రవాణా సౌకర్యముంటుంది. అది కడు వైభవంగా వుంటుంది!

న్యాయ నిర్ణేతకు విడిదిలోనే గాకుండా – ఆడిటోరియంలో కూడా కాఫీ టిఫిన్లూ... కూల్‌డ్రింకులూ... ఖరీదైన సిగరెట్లు సరఫరా చేయబడతాయి!

అంతా బాగానే వుంటుంది గానీ –

ఆడిటోరియంలో న్యాయనిర్ణేత శిలావిగ్రహం మాదిరి కూచోవాలి. ప్రదర్శన జరుగుతుండగా – మామూలు ప్రేక్షకుడల్లే – ప్రతి ఆఫ్టరాల్ సన్నివేశానికీ రియాక్టు కాకూడదు!

కామెడీ సీన్లకి పకపకా నవ్వకూడదు. ట్రాజెడీ ఘట్టాలకు వలవలా ఏడవకూడదు. నవ్వొచ్చినా ఏడుపొచ్చినా గుట్టుగా వుండాలి!

గుట్టుగా లేకపోతే–

ఫలితాలు ముందే తెలిసిపోతాయి!

అప్పుడు ఆ పోటీలకు విలువేముంటుంది?

ఎన్నికలు కూడా ఇంచుమించు నాటక పోటీల్లాటివే!

ఇక్కడ ఓటరు మహాశయుడే న్యాయనిర్ణేత!

ఇతడు నాటక పోటీల్లో న్యాయనిర్ణేత మాదిరి రూల్సు పాటించడు. పైగా – ఉత్తుత్తి రియాక్షన్లు అనేకం చేస్తుంటాడు. అభ్యర్థిని ఉత్సాహపరిచే నిమిత్తం మీకేం ఫర్లేదంటాడు. నా ఓటు మీకేనంటాడు. ఆరునూరైనా నూరు ఆరైనా గెలుపు మనదేనంటాడు!

అభ్యర్థి అవును కాబోసనుకుంటాడు! ప్రత్యర్థికి డిపాజిట్టు కూడా దక్కదని ప్రకటిస్తాడు!

ఫలితాలు తెలుస్తాయి!

ఆరు నూరు లెక్క అయోమయంగా తయారవుతుంది. గెలుపు మనదే అనిపించుకున్న అభ్యర్థి ఓడిపోతాడు. డిపాజిట్టు కూడా దక్కదనుకున్న ప్రత్యర్థి గెలుపొందుతాడు!

ఈ విన్యాస రథానికి సారధెవరు?

ఇంకెవరు – ఓటరు మహాశయుడే!

❖

ఈ సంచికలో . . .

ఓరా! ...	3
కార్టూన్ కదంబం... ...	4
కవర్ స్టోరీ ...	5
జీవనశైలి ...	10
బాలల కథ ...	11
బాలనేస్తాలు ...	12
రియల్ స్టోరీ ...	14
ఇంతిసంగతులు ...	16
ఆరోగ్యం ...	18
పుస్తక పరిచయం ...	20
న్యాయసలహాలు ...	24

ఇంకా...

కార్యాచరణకు ఆసన్నమైన కాలం!

కథ ... 8, 9



కుమ్మక్కు

కచేరి ... 17



మైమరపించే మైసూర్ అందాలు

టూరిస్ట్‌గైడ్ . . . 21

సామాజిక రుగ్మతలకు అద్దం పట్టిన నాటికలు

కళాసాహితి . . . 22, 23

ఓరా!

చట్టానికి దేవుళ్ళ ముసుగు



'పేషెంట్ నెంబరు యాభై ఆరుకి మరో ఆర్నెల్లలో "జై మాతా ది"! పేషెంట్ నెంబరు ముప్పైయారుకి ఇంకో ఐదు నెలలకే పండంటి 'జై శ్రీకృష్ణ' !! మరి ఆ పేషెంట్ నంబర్ చప్పన్(56) కీ బాత్ జర జల్దీగా చెప్పమను. ఆ పని ఖతమ్ అయిపోతే మనం కూడా "అబ్ తక్ చప్పన్" అని గర్వంగా చెప్పుకోవచ్చు. ఐదారురోజులు గడిస్తే ఆ 'మాతా ది' ని ఏంచెయ్యలేం అన్జెప్పండి!" ఇదీ ఇప్పుడు అహమ్మదాబాద్‌లోని డాక్టర్ల, మెడికల్ లాబ్‌ల సరికొత్త కోడ్ భాష. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్-1972, లింగనిర్ధారణ పరీక్షల నిషేధం లాంటివి మహా చికాకు తెప్పించాయట! అందుకని ఈ రహస్యపరిభాషగా ఆడపిల్లయితే జై మాతా ది అని, మొగపిల్లాడయితే జై శ్రీకృష్ణ అని దేవుళ్ళ పేరిట సదరు ఆడశిశు హత్యాకాండను కొనసాగిస్తూనే ఉన్నారు. దేవుడి పేరుతోనైతే ఏ శిక్షా పడకుండా ఆ దేవుడే కాపాడుతాడని వారి పిచ్చి నమ్మకం!



కాదేదీ చోరీకి అనర్హం!

ఇటీవల దొంగలకు మా చెడ్డ చిక్కొచ్చిపడింది. బ్యాంకుల్లో లాక్ సిస్టమ్ అంతా కంప్యూటరైజయిపోయింది. ఇళ్ళలోనేమో "కుయ్యో...కుయ్యో..." అంటూ బీఫింగ్ ఆలార్మింగ్ సౌండ్ వచ్చేటి, వీడియో కెమేరాలులాంటివి ఎట్టేసుకున్నారు. అందులోనూ ఆటికీ పోలీస్‌కంట్రోల్ రూమ్‌కి కనెక్షనెట్టేసుకున్నారు. ఏ ఇంటికి కన్నమేద్దామన్నా ఇలాంటి ఏర్పాట్లు జరిగిపోనాయి. మరేటి సేద్దారన్నా ఏటి దారినేదు మరి. అందుకని ఇటీవల మన చోరశిఖామణులు అనగా దొంగలుంగార్లు నేలమాళిగ మురుక్కాలువల మూతలను(డ్రైనేజీ మ్యాన్‌హోల్స్) దొంగిలించడం మొదలెట్టినారు. కలకత్తా లాంటి మహానగరాలలో ఒక్కరోజులో పదివేల ఇనుపమూతల్ని, హైదరాబాద్‌లాంటి చోట్ల వందలసంఖ్యలో తమ చేతివాటం చూపి పాతినుము కింద అమ్మేస్తున్నారుట!

"గాడిదలచే నినాదాలిప్పిస్తాం...!"

"మాకిక వేరే దారే లేకపోతే ఏం చేస్తాం...మా గాడిదల్ని తీసుకొచ్చి మీ ఇంటిముంగిట ఓంద్ర పెట్టిస్తాం" అని పాట్నాలోని రజకులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఈ రజకులే కనుక సమ్మె కడితే బీహారు ముఖ్యమంత్రి రబ్రీదేవికి, రైల్వే మంత్రి లాలూప్రసాద్ యాదవ్‌కే కాదు పాట్నాలో ఉన్న మంత్రులకు, ప్రభుత్వాధికారులకు కూడా "ఉతుకుడు కార్యక్రమం" తప్పదు. అనేక సంవత్సరాలుగా ధోభీఘాట్‌గా ఉపయోగించుకుంటున్న చెరువుప్రాంతాన్ని వేరే అవసరాలకుపయోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇలా చేస్తే మా బతుకుతెరువు సంగతి, దానితో ముడిపడివున్న మీ ఒంటి బట్టల శుభ్రం సంగతేంటని నిలదీస్తున్నారు. "అక్టోబరు 16 నుంచి మీ బట్టలుతకం" అని తెగేశారు. అప్పటికీ వినకపోతే "మా గాడిదలన్నింటినీ మీ ఇంటి ముందుకి ఊరేగింపుగా తీసుకొచ్చేస్తాం" అని అల్టిమేటం ఇచ్చారు. గార్దభాల ఘెరావ్ వర్ధిల్లాలి!

కా
ర్టూ
న్
క
దం
బం

హమ్మయ్యా!
హమ్మయ్యా!!
కర్ణాటక
వీరప్పన్ కాల్చివేత
తమిళనాడు

అసెంబ్లీ
ఉపఎన్నికలు
దేశం


గెలుపుకోసం గడ్డం పెంచారు కదా, మరి ఓడిపోయారు గడ్డం గీసుకుంటారేమోనని వచ్చాడట
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన-బిజెపి ఓటమి
థాకరే

నాగసూరి వేణుగోపాల్

వార్తా ఛానళ్ళ వెల్లువ!

వార్తల తోడ ఛానళ్ళు వర్థిల్లు జగతిలోన - అని మనం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మనకు దాదాపు 30 వార్తా ఛానళ్ళు వున్నాయి. అంటే కేబుల్ ఛానళ్ళు, వార్తలు ప్రసారం చేసే ఈటీవీ, తేజ, మా టీవీ వంటివి కాకుండా అన్నమాట. టీవీ-9, ఈటీవీ-2, తేజ న్యూస్ ఛానల్ వంటి ఛానళ్ళే ముప్పయ్యన్నమాట. అబ్బో అనకండి. మరో ఆరునెలల్లో యింకో పది ప్రారంభించబడుతున్నాయని వార్తలు వస్తున్నాయి. సంవత్సరం క్రితం తెలుగులో వార్తా ఛానల్ - 24 గంటల ఛానల్ లేదు. కానీ నేడు మూడు పూర్తి నిడివి వార్తా ఛానళ్ళు వున్నాయి. మరికొన్ని ముందుకు వస్తాయని సమాచారం.

పాతిక సంవత్సరాల క్రితం రంగుల టీవీ అంటే ఏమిటో మనకు తెలియదు. పుష్కరం క్రితం ప్రయివేటు ఉపగ్రహ ఛానల్ అంటే వార్త! ఎనిమిదేళ్ళ క్రితం న్యూస్ ఛానల్ ఎలాంటిదో మనకు అసలు అవగాహన లేదు. కానీ నేడు ఒక్క తెలుగులోనే మూడు వార్తా ఛానళ్లు! అదీ పరిస్థితి.

స్టార్ న్యూస్ శ్రీకారం

1998 ఫిబ్రవరి 3 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా స్టార్ సంస్థ వారి "స్టార్ న్యూస్" మొదలైంది. అప్పటి ప్రధాని ఐ.కె.గుజ్రాల్ తన నివాసం నుంచే రిమోట్ ద్వారా స్టార్‌న్యూస్ ఛానల్‌ను ప్రారంభించారు. ఇలా 24 గంటల వార్తా ఛానల్ ప్రారంభమయినపుడు వార్తా ఛానల్ 24 గంటలు అవసరమా? ఏమి ప్రసారం చేస్తారనే ఆసక్తి వుండేది. ప్రణయ్‌రాయ్ ఎన్‌డిటీవీ వార్తా కార్యక్రమాలను రూపొందించి స్టార్ వారికి యిచ్చేవాడు. అప్పటికి స్టార్ అంటే ఇంగ్లీషు తెలిసిన వారికి ఒక గ్లామరస్‌గా వుండేది. ఎన్నికల సమయం కనుక కార్యక్రమాలు రక్తికట్టాయి. ఛానల్ ప్రాచుర్యంలోకి వచ్చింది. చాలా వైవిధ్య భరితమైన కార్యక్రమాలు యిచ్చేవారు. ఉదాహరణకు ప్రముఖ పాత్రికేయుడు సునీల్ సేథీ సినిమాల గురించి లోతయిన కార్యక్రమం రూపొందించేవాడు. ఇటువంటి కార్యక్రమం తెలుగులో ఇంతవరకు రాలేదు.

దూరదర్శన్ మెట్రోఛానల్‌లో 'ఆజ్‌తక్' అనే వార్తా కార్యక్రమం రాత్రిపూట ప్రసారమయ్యేది. దీన్ని 'ఇండియాటుడే' సంస్థ రూపొందించి సమర్పించేది. దీనికి బహుళ ప్రజాదరణ వుండేది. ఈ విషయం గమనించి ఇండియాటుడే సంస్థ 'ఆజ్‌తక్' అనే హిందీ వార్తా ఛానల్ ప్రారంభించింది. ఇప్పటికీ 'ఆజ్‌తక్'దే హిందీ వార్తా ఛానళ్ళలో అగ్రస్థానం. స్టార్‌టీవీకీ, జీ సంస్థకూ మొదట్లో ఒప్పందాలున్నా చివరకు తెగతెంపులు కావడంతో పోటీ వార్తా ఛానళ్ళ విషయంలో కూడా మొదలైంది. 'ఎల్- టీవీ'ని 'జీ ఇండియా టీవీ'గా మార్చారు. దాన్నే తరువాత 'జీన్యూస్' అన్నారు. జీన్యూస్ ఎప్పుడూ పాపులర్ పద్ధతిలోనే నడిచేది. ప్రముఖ టీవీ విమర్శకురాలు అమితామాలిక్ ఒక చమత్కారపు వ్యాఖ్య చేశారు. ప్రపంచంలో ఏ భాషలోనూ జీన్యూస్ వంటి 24 గంటల వార్తా ఛానల్‌లేదు. ఎందుకంటే వార్తా ఛానల్ అంటూ రోజుకు మూడు సినిమాలు ప్రసారం చేయడం ఒక జీన్యూస్‌కే చెల్లు - అని. ఈ నేపథ్యంలో ఇంగ్లీషులో స్టార్‌న్యూస్, హిందీలో ఆజ్‌తక్ ఆధిపత్యం వహిస్తూ సాగాయి.

2003-వార్తా ఛానళ్ళ విస్ఫోటనం :

వందకోట్ల జనాభా... రెండు డజన్ల భాషలు... పదికోట్ల టీవీ సెట్లు - ఇలా చూస్తాడు ఛానల్ ప్రారంభించేవాడు. సినిమాలాగా, క్రికెట్‌లాగా టీవీ ఛానల్‌కు కూడా గిరాకీ వుందని వారు భావిస్తారు. వ్యాపారం, భాష, స్థానికం అనే కోణాల్లో ఇంకా టీవీ ఛానళ్ళకు అవకాశం ఉంది. ఆ దిశలోనే విస్తృతి సాగుతోంది. స్థానిక వార్తలు, స్థానిక ప్రకటనలతో నడుద్దాం అనే ఆలోచన చలామణిలోకి వస్తోంది. సహారా 36 ఛానళ్ళు తీసుకురావడంలో అంతరార్థం అదే! ఈ రీతిలో ఛానళ్ళ విస్ఫోటనాన్ని అవగతం చేసుకోవాలి. లేకపోతే కేవలం రెండేళ్ళలో ఛానళ్ళ ఆదాయం 100 కోట్ల రూపాయల నుండి 350 కోట్ల రూపాయలు ఎలా కాగలదు?!



వార్తా ఛానళ్ళ విస్తృతికి సంబంధించి 2003 ఒక కీలకఘట్టం అని చెప్పవచ్చు. దీనికి నేపథ్యం సంస్థల్లో వచ్చిన విభేదాలు! స్టార్ టీవీకి ఎన్‌డిటీవీ వార్తలు రూపొందించి సాఫ్ట్‌వేర్ యిచ్చేవారు. ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం 2003 మార్చి 31తో తెగిపోయింది. స్టార్ టీవీ తెలివిగా

'స్టార్‌న్యూస్'ను హిందీ వార్తా ఛానల్‌గా మార్చివేసింది. చాలా అందమైన యాంకర్లతో వార్తలు చదివించడం ప్రారంభించింది. విడిపోయిన ఎన్‌డిటీవీ – ఒకటెందుకు రెండు అని – "ఎన్‌డిటీవీ 24ఎక్స్‌టి" అనే ఆంగ్ల వార్తా ఛానల్, "ఎన్‌డిటీవీ ఇండియా" అనే హిందీ వార్తా ఛానల్‌ను – విడిపోయిన పక్షం రోజుల్లోనే మొదలు పెట్టింది. ఇండియాటుడే వాళ్ళది ఆజ్‌తక్ వుండి, ఆంగ్లంలో "హెడ్‌లైన్స్ టుడే" అని మరో ఆంగ్ల వార్తా ఛానల్‌కు శ్రీకారం చుట్టారు.

మరోవైపు జీ సంస్థకూ సహారా సంస్థకూ ఏవో గొడవలు వున్నాయి. జీటీవీ వార్తల్లో పనిగట్టుకుని సహారా సంస్థలను విమర్శిస్తున్నారని సహారా సంస్థ వార్తా పత్రికలకు పూర్తి పేజీ ప్రకటనలు యిచ్చారు. ఇదంతా గమనించి ఇక లాభం లేదని సహారా టీవీ ఛానల్ ప్రారంభించారు. ఈటీవీ రాష్ట్రాల వారిగా ఒకేసారి ఆరు ఛానళ్ళు ప్రకటించి ప్రారంభించింది. ఈ ప్రకటన వెలువడిన సమయంలో సహారా నగరానికో ఛానల్ అంటూ 36 ఛానళ్ళు ప్రకటించారు. అంతేకాదు 'సహారా సమయ్' వార్తా ఛానల్ మొదలు పెట్టారు.

స్వంత భాషకు ఆదరణ :

భాష కచ్చితంగా ఎక్కువగా కలుపగలదు. అదే హిందీ 'ఆజ్‌తక్' రుజువు చేసింది. వార్తా పత్రికల కన్నా వార్తా ఛానల్ ఎక్కువ ప్రభావితం చేయగలదని తేటతెల్లం అయ్యింది. ఉదాహరణకు సంవత్సరం క్రితం లెక్కల ప్రకారం 160 సంవత్సరాల ఘనకీర్తి గల 'టైమ్స్ ఆఫ్ ఇండియా' రెవెన్యూ 1500 కోట్ల రూపాయలు కాగా, పది సంవత్సరాల వయసున్న స్టార్ టీవీ ఏటా 1200 కోట్ల రూపాయలు గడిస్తోంది. ఒక్క ఆదాయమే గాదు – ఇతరత్రా కూడా! టైమ్స్ ఆఫ్ ఇండియాకు 6.1 మిలియన్ పాఠకులుండగా, స్టార్‌టీవీకి 55.9 మిలియన్ వీక్షకులని 2002 రీడర్‌షిప్ సర్వే చెబుతుంది. మరి భాష ప్రజల భాష అయితే! ఇక ఎదురే వుండదు. ఉదాహరణకు టీవీ-9 జాతీయ వార్తా ఛానళ్ళు వీక్షకులను తన బుట్టలో వేసుకుందని విశ్లేషణలు వస్తున్నాయి. టీవీ-9 ఇటీవల కన్నడంలో వార్తా ఛానల్ ప్రారంభించింది. సహారా సమయ్ యు.పి., ఎ.పి. ఛానళ్ళు ఆజ్‌తక్‌కూ, ఎన్‌డిటీవీకి గట్టిపోటీ ఇస్తున్నాయి. ఇపుడు సహారా సమయ్ బీహార్, రాజస్థాన్, వెస్ట్‌బెంగాల్‌కు ఛానళ్ళు ప్రారంభిస్తోంది. స్టార్ న్యూస్ ఇప్పుడు ఇంగ్లీషులోనూ, ప్రాంతీయ భాషల్లో వార్తా ఛానళ్ళు ప్రారంభించాలని చూస్తోంది.

తెలుగులో వార్తా ఛానళ్ళు :

తెలుగు వార్తా ఛానళ్ళకు కూడా 2003 సంవత్సరం కీలకఘట్టం. మధ్యంతర అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఒక కారణం అని చెప్పుకోవచ్చు. అంతకుముందు ఎంతో కాలంగా ఈటీవీ 24 గంటల వార్తా ఛానల్ తెస్తోందని ప్రచారం మొదలైంది. అంతకుముందు రెండవ ఛానల్ అంటూ 'తేజ' గురించి జెమిని ప్రచారం చేసింది. చాలా ఆలస్యంగా ప్రారంభించింది. అది కూడా జెమిని లాగే రూపొందించబడింది. జెమినిలో కేవలం సీరియల్స్, తేజలో సినిమాలు, వార్తలు అన్నట్టు సాగింది. వీటితో ఎలా పోటీ పడాలని ఈటీవీ కాస్త ఆలస్యం చేసింది. అంతకుముందు గంటగంటకూ ఐదు నిమిషాల వార్తలు ప్రసారం చేసిన ఈటీవీ కారణం చెప్పకుండా ఈ వార్తా బులెటెన్లను ఆపివేసింది. మరాఠీ, కన్నడ భాషల్లో ఇది ప్రజాదరణ పొందినా తెలుగులో తగ్గాల్సి వచ్చింది ఈటీవీకి! ఈ నేపథ్యంలో ఈటీవీ వార్తా ఛానల్ ఆలస్యం అవడంలో అర్థముంది.

అయితే 2003 డిసెంబర్‌లో టీవీ-9 టెస్ట్‌సిగ్నల్‌గా, 24 గంటల వార్తా



"భవిష్యత్తు న్యూస్ ఛానళ్ళదే"

(ఇటీవల 'బిజినెస్ వరల్డ్' చేసిన సర్వే ప్రకారం టాప్ టెన్ రేటింగ్‌లో 'ఆజ్‌తక్' న్యూస్‌ఛానల్ మొదటి స్థానంలోనూ, 'టీవి 9' ఆరవ స్థానంలోనూ ఉంది. దక్షిణాది రాష్ట్రాల వరకూ చూస్తే టీవీ 9 మొదటి స్థానంగా లెక్కించుకోవచ్చు. ఈ సందర్భంగా టీవి 9, రవిప్రకాశ్‌తో ప్రజాశక్తి- సండేడెస్క్ చేసిన ఇంటర్వ్యూ)

సండే డెస్క్: తెలుగు వార్తా చానళ్ళ ప్రారంభం, దాని నేపథ్యం చెప్పండి.

రవిప్రకాశ్: టీవీ సీరియల్స్ ఓవర్‌డోస్ అయ్యాయి. టీవీల్లో వేసే సినిమాలు, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాల పట్ల విసిగిపోయారు. ఇంటిలోనే ఐడియల్‌గా ఉండిపోయిన మహిళలు ఈరోజున బయటకు వస్తున్నారు. ప్రియారిటీస్ మారిపోయాయి. సమాజంలో, జీవితంలో అనేక మార్పులొచ్చాయి. ప్రజల్లో ఈరోజు ఏం జరిగింది, ఈ నిముషం ఏం జరిగింది తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది. పెరిగిన ఆధునిక పరిజ్ఞానం అందిస్తున్న టెక్నాలజీ వార్తలను అందించడంలో వీక్షకులను కట్టిపడేస్తోంది. పాప్యులర్ సినిమాల కంటే మించిన ఉత్కంఠత కలిగించాయి. ఈ చానళ్ళ వెల్లువ చూస్తే భవిష్యత్తు న్యూస్‌ఛానళ్ళదే అనిపిస్తుంది. పాశ్చాత్య దేశాలలో ఎప్పుడో ఈ న్యూస్‌ఛానల్స్ ప్రారంభమయ్యాయి. గత ఎన్నికల నేపథ్యం మేము న్యూస్‌ఛానల్ మొదలెట్టడానికి బాగా సహకరించింది.

ప్ర.: "ఎలైట్-పాప్యులర్-స్పెషలైజేషన్" అనే మీడియా ప్రోగ్రెషన్ సైకిల్ లో పాప్యులర్, స్పెషలైజేషన్ దశలకు చేరుకున్న దృశ్యమాధ్యమంగా టీవీ 9 ఛానల్ పాత్ర వివరించండి.

ర.ప్ర.: టెక్నాలజీని అర్థం చేసుకున్నాం. ప్రజల జిజ్ఞాసను ఎలా ఉపయోగపెట్టుకోవాలో నేర్చుకున్నాం. ప్రజలకవసరమైన న్యూస్ ఇచ్చాం. మా ఛానల్‌లోకి సామాన్యప్రజను చూపెట్టాం. కామన్‌మేన్, కామన్ ఉమెన్ దగ్గరకెళ్ళాం. సామాన్యుల అవసరాలు, వాటికి కలిగే ఆటంకాలు...ఉదాహరణకు రేషన్‌కార్డు, ఏదన్నా సర్టిఫికేట్ కావాలని వెళ్ళినా లంచం వేధింపులు వీటన్నిటినీ ఫోకస్ చేశాం. వారి మధ్యనుంచి కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాం. రచ్చబండ, 9పియమ్ విత్ రవిప్రకాష్, ప్రజానాడి లాంటి కార్యక్రమాలు అందిస్తున్నాం. అవినీతికి వ్యతిరేకంగా టీవి 9 ను నిలబెట్టాం. మా ఛానల్ గ్రూప్ ఆఫ్ రిపోర్టర్స్ అలాంటి చురుకుదనంతో కదిలివెళ్ళడం వల్ల ఆ ఫలితాలు వస్తున్నాయి.

ప్ర. టీవీ వీక్షకులనుంచి ఏ ఆదాయమూ రాని చానల్‌గా న్యూస్ ఛానల్ ఎలా నిలుస్తుంది?

ర.ప్ర: సామాజిక బాధ్యతగా దీన్ని నిర్వహిస్తున్నాం. దానితో పాటుగా దీని మనుగడకు పాటించవలసినవి కూడా ఉంటాయి. తెలుగులో న్యూస్‌ఛానల్ ప్రారంభమయినప్పుడు మార్కెట్టు చిన్నది. ఈ ఛానల్ చూసేవారి సంఖ్య ఎంత పెరిగితే దానికి తగ్గట్టు స్పాన్సర్స్, ఆదాయం ఉంటుంది. చూసేవారి సంఖ్య పెరిగేలా ఆసక్తికర కార్యక్రమాలు రూపొందించుకోవాలి.

ప్ర.: మీ ఛానల్ రూపకల్పనలోని అంశాల్ని చెప్పండి.

ర.ప్ర.: ఎన్‌డిటీవి, అల్ జజారా లాంటి గ్రూప్ ఆఫ్ ప్రొఫెషనల్స్ యొక్క జర్నలిజం, వాటి ప్రెజెంటేషన్‌ను పరిశీలించాం. అలా ఒక ప్రొఫెషనల్స్ నడిపే ఛానల్‌లాగా టీవీ 9ను రూపొందించాం. ఇదొక 'ఐ బాల్ గేమ్'. ఇప్పుడేం జరుగుతోందనే వివరాలను కన్నార్పకుండా చూపించడంలో శ్రద్ధ వహించాం. ప్రజల్లో వచ్చిన జీవన వేగానికి తగ్గట్టుగా 30నిముషాల బులెటెన్లు రూపొందించాం. అవి జరిగిన సంఘటనల హెడ్‌లైన్సే. ప్రింట్ మీడియాలాగా వార్త పూర్తిపాఠం ఇస్తే ప్రేక్షకులు లేచిపోతారు.

ప్ర.: ఆకట్టుకునే పేరిట నగ్నసత్యాలు అంటూ ఒక్కో వార్త ఐటమ్‌కు ఒక్కో వస్త్రాన్ని విడిచేస్తూ, చివరకు నగ్నత్వాన్ని చూపించే న్యూడ్ న్యూస్‌ఛానల్‌పై మీ కామెంట్...

ర.ప్ర.: ఈ రోజున ఈజియస్ట్ సెల్లింగ్‌గా ఈ న్యూడిటీని ఉపయోగించుకుంటున్నారు. ఐ బాల్ కాచింగ్ కోసం కొందరి బలహీనతలను ఇలా మార్కెట్టు చేస్తున్నారు. అటువంటి న్యూస్ ఎపిసోడ్ చూసేవారు వార్తను చూడరు. ఇలాంటివి నిలబడవు.

ఛానల్ ప్రారంభమైంది. దీంతో దృశ్యం మారిపోయింది. ఆలస్యం చేసిన ఈటీవీ-2 హఠాత్తుగా మొదలైంది. కేవలం రోజుల వ్యవధిలో రెండు పూర్తి నిడివి తెలుగు వార్తా ఛానళ్ళు ప్రారంభమయ్యాయి. చాలా వేగంగా, హుషారుగా వార్తలు ఇవ్వడం ప్రారంభించింది టీవీ-9. ఈటీవీ మాత్రం వ్యవసాయం, ఆరోగ్యం, స్త్రీలు, యువత ఆధారంగా మంచి కార్యక్రమాలు రూపొందించి ఇవ్వడం ప్రారంభించింది. అయితే పూర్తి వార్తలు ఇస్తున్న టీవీ-9తో పోటీపడి ప్రతిగంటకూ అరగంట వార్తలు ఇవ్వడం మొదలు పెట్టింది.

టీవీ-9 వారి ఉత్సాహం, ఈటీవీ వారి పట్టింపు ఎంతోకాలం వుండవులే అని జెమిని-తేజలు అలాగే నడిచాయి. అయితే క్రమంగా ఈ రెండు ఛానళ్ళు ప్రజాదరణ పొందుతున్నాయని గమనించి ఇక లాభం లేదని తేజ న్యూస్‌ఛానల్ 2004 సెప్టెంబర్ 5న ప్రారంభించింది. దాంతో తెలుగులో మూడు వార్తా ఛానళ్లు అయ్యాయి.

పే ఛానళ్ళ కథా కమామిషూ

సన్ టీవీ వారి తమిళ ఛానళ్ళు పే ఛానళ్ళు కాదు. కాని వారి తెలుగు ఛానళ్ళు పే ఛానళ్ళు! ఎందుకు? ప్రకటనలు తీసుకోకుండా, ప్రసారాలు చేసేవి పే ఛానళ్ళు! కానీ మనదేశంలో అన్నీ విభిన్నంగా ఉంటాయి. సోనీ పే ఛానల్ నాణ్యత బాగా వుండేది. తెలుగులో మా టీవీ పే ఛానల్‌గా 2002 ఏప్రిల్‌లో మొదలైంది. దాంతో జెమిని, తేజ కూడా పే ఛానళ్ళుగా మార్చారు. ఆదాయం ఎందుకు వదులుకుంటారు. మిగతా వారు కూడా తమ మార్గంలోనే నడుస్తారని ఆశించారు.

ఈటీవీ, ఈటీవీ-2, టీవీ-9, విస్సా పే ఛానళ్ళు కాకపోవడంతో ఈ పేఛానళ్ళ వ్యవహారానికి గండిపడింది. జెమిని, తేజలను పే ఛానళ్ళుగా కొనసాగిస్తున్నారు. అందుకే తేజను తేజన్యూస్ ఛానల్‌గా మార్చకుండా - మూడవ ఛానల్‌ను ఫ్రీ ఛానల్‌గా నడుపుతున్నారు. అనువాదపు సీరియల్స్, సినిమా బిట్లతో కార్యక్రమాలు నడిపే ఛానల్ పే ఛానల్. కానీ వార్తా ఛానల్ మాత్రం ఫ్రీ ఛానల్. ఛానళ్ళ మహత్తు!

ఛానళ్ళ వెల్లువ !

ఛానళ్ళు ఎన్ని వస్తున్నాయో, మరెన్ని మూతబడుతున్నాయో తెలియడం లేదు. విస్సా అర్ధాంతరంగా ఆగిపోయింది. మళ్ళీ వస్తుందని అంటున్నారు. కన్నడంలో కావేరి, ఉదయ్ మూతపడ్డాయి. తమిళలో భారతి కూడా అంతే! అయితే ఈ సమయంలో కొత్త ఛానళ్ళకు కొదవలేదు.



తెలుగులో మాటీవీ వార్తా ఛానల్‌తో వస్తోందని వార్తలు వచ్చాయి. స్టార్ వారి తార గురించి సరేసరి! చాలా రోజుల నుంచి ఊరిస్తున్నారు. 'వార్త' దినపత్రిక వార్తా ఛానల్‌తో వస్తోంది. ఇవి కాక మరెన్నో పేర్లు వినబడుతున్నాయి. వేచి చూడాలి.

పాత్రికేయులు ఛానళ్ళ అధిపతులు కావడం ఇటీవలి పరిణామం. ప్రణయ్‌రాయ్ ఎన్‌డిటీవీ ఛానల్ ప్రారంభించడం అందరికీ తెలుసు. టీవీ-9 విషయంలో రవిప్రకాష్ భూమిక కీలకమైంది. రజత్ శర్మ 'ఇండియా టీవీ'ఛానల్ ప్రారంభించాడు. వీర్ సంఘ్వి స్టార్ టీవీలో వాటా తీసుకున్నాడు. ఇవన్నీ గుర్తుకు వచ్చినపుడు తొలి మళయాళం ఛానల్ 'ఆసియా నెట్' ప్రారంభించిన శశికుమార్ పాత్రికేయుడు అన్న విషయం మరవకూడదు.

జర్నలిజం హడావిడి

న్యూస్ ఛానళ్ళు, న్యూస్ ప్రోగ్రామ్స్ పెరగడంతో పాత్రికేయులకు మరింత గ్లామర్ పెరిగింది. గ్లామరస్ పాత్రికేయులకు డిమాండ్ మరింత అయ్యింది. ఇపుడు ఎలక్ట్రానిక్ మీడియా, విజువల్ మీడియా అనేవి చాలా ఆకర్షణీయంగా మారాయి. వీటికి సంబంధించి కోర్సులు, సంస్థలు తామర తంపరగా వెలుస్తున్నాయి. జిలుగు కారణంగా ఇటు రావాలనుకున్న యువత పెరగడంతో ఈ కోర్సులకు ఉన్న పళాన గిరాకి పెరిగింది.

పత్రికలకనుబంధంగా ఛానళ్ళు

ఇండియాటుడే, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఈనాడు, సన్ వంటి సంస్థలు పత్రికారంగం నుంచి టీవీ రంగంలోకి వ్యాపించాయి. అంటే తమ ఏకచ్ఛత్రాధిపత్యాన్ని ఇక్కడ కూడా కొనసాగించాలని వీరి ప్రయత్నం. వారు విజయం కూడా పొందుతున్నారు. అమెరికాలో 'క్రాస్‌మీడియా' ఆధిపత్యంపై నిషేధాలు వున్నాయి. మన దేశంలో ఇటువంటివి లేవు. ఇటువంటి గొలుసు సంస్థలు మరిన్ని వచ్చినా ఆశ్చర్యం లేదు.

వార్తలే కాదు..

మన దేశంలో వున్న ఏకైక "బిజినెస్ ఛానల్ సిఎన్‌బిసి-టివి18". ఇది నాలుగేళ్ళుగా శ్రమించి 2004 మార్చిలో లాభాల బాటలో పడిందని వార్తలు. ఇపుడు హిందీలో బిజినెస్ ఛానల్ తేవాలని ప్రయత్నం జరుగుతోంది. అలాగే జీటీవీ కూడా బిజినెస్ ఛానల్ తేవాలని ప్రయత్నిస్తోంది. వీటికితోడు ఎన్‌డిటివి, టైమ్స్ ఆఫ్ఇండియా సంస్థలు కూడా బిజినెస్ ఛానల్స్ ప్రారంభిస్తున్నాయని తెలుస్తోంది. అలాగే ఇండియా టుడే ఆరోగ్యం గురించి విడిగా ఛానల్ ప్రారంభించాలని యోచిస్తోంది.

అయితే ఎందుకు ?

ఇలా వార్తా ఛానళ్ళు వెల్లువగా రావడం వల్ల ప్రయోజనం ఏమిటి? అనే ప్రశ్న ఉదయించక మానదు. కెమెరా కళ్ళు, కలాల పహారాకు తోడవడంతో మూలపడిన అంశాలు ముఖ్య స్థానంలో వస్తాయి. సందేహం లేదు. అయితే పోటాపోటీగా - వార్తను పరీక్షించకుండా బుల్లితెరకెక్కించడం కూడా జరగవచ్చు. ఇరవై నాలుగ్గంటల ఛానళ్ళు వచ్చాక - వార్త, నేపథ్యం, ప్రాధాన్యత, విశ్లేషణ, భాష, వ్యాఖ్య, చర్చ, ఊహ అన్నీ ఇన్‌స్టంట్ అయిపోయాయి అని 'అవుట్‌లుక్' సంపాదకులు వినోద్ మెహతా విచారించడంలో ఔచిత్యం వుంది. స్టార్ సంస్థ వార్తలందించడంలో విలేకరులు, యాంకర్ల అందచందాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమని ప్రసిద్ధ పాత్రికేయుడు కులదీప్ నయ్యర్ వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుమించి వేమన ఏనాడో చెప్పినట్టు అంతా 'పసిడి కలుగువాని' కొరకే - వాడి మార్కెట్టు కొరకే శ్రమించడం అసలు అనర్థం. అంతేకానీ బడుగు జీవి, శ్రామికజీవి వారి ఎజెండాలో అంతర్ధానం అవడం పెద్ద విషాదం. ✤

ఆర్.కె.కటారి

నిరంజన్ భార్య నీరజ పుట్టింటి నుంచి కారులో వస్తుంటే రోడ్డు పొట్టనబెట్టుకుంది! ప్రేమించి పెళ్ళి చేసుకొని పట్టుమని పదినెలలైనా కాలేదు! భార్య అంటే ప్రాణం పెట్టే నిరంజన్ ఆమె ఆకస్మిక మరణానికి తట్టుకోలేకపోయాడు. వెంటనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తప్పించారు. ఎలాగో బతికి బయటపడ్డాడు. మళ్ళీ అటువంటి ప్రయత్నం చెయ్యనని ప్రమాణం చేయించుకున్నారు తల్లిదండ్రులు. కాని, ఎంత ఓదార్చినా ఆరని దుఃఖాన్ని తగ్గించలేకపోయారు.

కర్తవ్యాచరణకు ఆసన్నమైన కాలం!

విషయం తెలుసుకొని బంధుమిత్రులు వచ్చి సానుభూతి తెలిపి వెళ్ళారు.

రెండు రోజుల నుంచి నిరంజన్ ఎప్పుడూ తన గది తలుపులు వేసుకొని కళ్ళు మూసుకొని పడుకొనే వుంటున్నాడు. అతనింకా క్షోభిస్తున్నాడో, ఆలోచనాంబుధిని మధిస్తున్నాడో!

* * *

"హలో!"

"ఊఁ"

"వాళ్ళూ వీళ్ళూ వచ్చి పలకరిస్తున్నారు. నువ్వు ఒంటరిగా వున్నప్పుడు తీరికగా మాట్లాడొచ్చని ఇప్పటిదాకా ఆగాను... చూడూ! నీ దుఃఖం ఒకనాటితో తీరేది కాదు. ఒక విషయం తెలియక ఆత్మహత్యకి పాల్పడ్డావు. చావు మనం కోరుకున్నప్పుడు రాదు. అది కోరుకున్నప్పుడు వస్తుంది! మొదటిదే నిరూపణ అయింది కదా? ఇక జీవితం మామూలుగా కొనసాగించు."

"నీరజ లేకుండా నేను బతకలేను!"

"మళ్ళీ అదేమాటా! చావనని ప్రమాణం చేశావు కదా?"

"ఆత్మహత్య చేసుకోను. నీరజ జ్ఞాపకాలతో క్రుంగి, కృశించి, నశించిపోతాను!"

"రెంటి ఫలితం ఒక్కటే – మరణం! ఒకటి వెంటనే జరిగేది. రెండోది, ఆలస్యంగా జరిగేది. ఆత్మహత్యే మహాపాపమైతే.. నీ శరీరాన్ని, మనసుని కృశింపజేసుకుంటూ, నీ తల్లిదండ్రుల మనసులను కృశింపజేస్తూ తనువు చాలించటం అంతకన్నా ఘోరమైన పాపం!"

"ఏమో! నాకవన్నీ తెలియవు. నా నీరజ లేకుండా నేను బతకలేను. అంతే!"

"పిచ్చివాడా!..."

"అవును! నీరజ లేదంటేనే నాకు

"స్వాతంత్ర్యం వచ్చినా నల్లదొరలు దాని ఫలాలను ప్రజలకు అందించడంలో ఘోరంగా విఫలం కావటమే కాకుండా స్వాతంత్ర్యాన్ని స్వాహాతంత్రంగా చేశారు! కొన్ని విషయాల్లో తెల్లదొరల పాలన కన్నా నల్లదొరల పాలన పరమ నికృష్టంగా వుంది! నేటి రాజకీయ వ్యవస్థ మీద కడుపు రగలని సామాన్య పౌరుడు లేడంటే అతిశయోక్తి కాదు! వీళ్ళే రేపటి ఉద్యమాలకు, విప్లవాలకు ఇంధనం! కావలసిందల్లా వాళ్ళని సక్రమ మార్గంలో నడిపే నేతలు!"

పిచ్చిపడుతోంది!"

"నీ ధోరణి గమనించే నిన్నలా పిలిచాను. ప్రేమ జీవితంలో ఒక భాగమే కాని, అదే జీవితం కాదు! జీవితం ఏ ఒక్క వ్యక్తికో అర్పించటానికి కాదు. మనం జన్మించింది జన్మ సార్థకం చేసుకోటానికే గాని అర్థరహితంగా, అర్ధాంతరంగా, అంతం చేసుకోడానికి కాదు! చేస్తే ఏమవుతుంది? నువ్వూ వుండవు, నీ జ్ఞాపకాలూ వుండవు! లోకం మిమ్మల్నీ, మీ ప్రేమనీ అనతికాలంలోనే మర్చిపోతుంది. అలా మర్చిపోకుండా వుండాలంటే నువ్వేదైనా చెయ్యాలి. అప్పుడే ఆమె ఆత్మ శాంతిస్తుంది!"

"ఏం చేయాలి?"

"నీకు బోలెడు ఆస్తి వుంది. నీరజ పేరు మీద ఒక అనాథాశ్రమం స్థాపించు. ఆ ప్రాంగణంలోనే నీరజని తలపింపజేసే కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించు. అప్పుడు నువ్వే కాదు, అక్కడి అనాథలంతా నిత్యం నీరజను స్మరించుకుంటారు. ఇంతకన్నా నువ్వామెకు సమర్పించగల నివాళి ఏముంటుంది!"

"మంచి ఆలోచన! అలాగే చేస్తాను. నా జీవితమంతా అనాథాశ్రమ నిర్వహణలోనే గడిపేస్తాను"

"అది నీరజకు నివాళి మాత్రమే. ఆశ్రమాన్ని నిర్వహించడానికి నీ జీవితాన్ని వెచ్చించనక్కర్లేదు. నీ పర్యవేక్షణలో నడుపవచ్చు. యువకుడివి! నీ శక్తి సామర్థ్యాలు సముద్రమంత రంగానికి అవసరమున్నాయి! అవి నీటి చెలమ లాంటి అనాథాశ్రమ నిర్వహణలో ఇంకిపోగూడదు!... నీ సంపాదన కుటుంబానికి అక్కర్లేదు. అందుకని ఉద్యోగం మానేయ్!"

"మానేస్తాను! సరే... నా శక్తి సామర్థ్యాలు సముద్రమంత రంగానికి అవసరమంటే, రాజకీయ రంగానికా?"

"సూక్ష్మగ్రాహివి! ఆ రంగానికి ప్రస్తుతం నీ శక్తిసామర్థ్యాలు ఎందుకు అత్యంతావశ్యకమో నీకు తెలుసు ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఏ స్థితిలో వుందో కూడా నీకు తెలుసు!"

"అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వుంది!... నేటి రాజకీయాల్లో నీతి, నిజాయితీ, త్యాగనిరతి, సేవాభావం కలికానికైనా కానరావు! అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, నేరప్రవృత్తి క్రమబద్ధీకరించబడ్డాయి. సిద్ధాంతాలు ఎప్పుడో పాతిపెట్టబడ్డాయి. గెలిచే సిద్ధాంతం పైనే పార్టీలు పని చేస్తున్నాయి! భిన్నమైనదని, క్రమశిక్షణ కలిగినదని చెప్పుకొనే పార్టీలు, జాతీయ పార్టీలు భిన్నత్వంలో కూడ - స్వాముల స్వాములవటంలో - ఏకత్వం ప్రదర్శిస్తున్నాయి! పార్టీలలో క్రమశిక్షణ కాగితం పులి మాత్రమే! ఎన్నికల్లో పార్టీలుకన్నా హీనంగా ప్రవర్తిస్తున్నాయి! పార్టీల వాళ్ళందరూ ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. ఒక చీఫ్ ఎలక్షన్ కమిషనర్ 'చట్టాన్ని ఉల్లంఘించే వారే చట్టాన్ని రూపొందించేవారుగా మారిపోతున్నారు!' అని వాపోయారు. అందుకే ఇలాంటి నీచ, నికృష్ట రాజకీయాలకి దూరంగా వుంటే మంచిదనిపిస్తోంది!"

"అదే తప్పు! ఒక మేధావి చెప్పినట్టు 'చెడు రాజకీయాలకి ప్రత్యామ్నాయం మంచి రాజకీయాలే తప్ప రాజకీయ రాహిత్యం కాదు!' అంటే, సచ్ఛీలురు రాజకీయాలలో చేరి జనశ్రేయమే పరమావధిగా మంచి రాజకీయాలు నెరపాలి తప్ప రాజకీయాలకి దూరంగా వుండిపోగూడదు!" 'సమాజం చెడువారి చేతలకన్నా, మంచివారి ఉదాసీనత, నిర్లిప్తతల వల్లనే ఎక్కువగా నష్టపోతోంది!' అని మార్టిన్ లూథర్‌కింగ్ కూడా అన్నారు. 'మోహరించిన సైన్యాలనైనా ఎదిరించగలం గాని, కార్యాచరణకు కాలం ఆసన్నమైన ఆలోచనలను ఎవరూ ఆపలేరు!' అని ఇప్పుడు - కార్యాచరణ గురించి ఆలోచనలకు తగిన కాలం ఆసన్నమైంది! అందుకే - ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలనే చైతన్యంతో, మహనుభావుల, మేధావుల మాటల్లోని స్ఫూర్తిని నీలో ఆవహింపజేసుకొని, సచ్ఛీలురందరిలో కూడా ఆ చైతన్యం కలిగించటానికి కార్యాచరణకు పూనుకో! అదే నీ తక్షణ కర్తవ్యం!"

"అలాగే చేస్తా... కానీ... నా ఒక్కడి వల్ల ఏమవుతుంది?"

"నీ ఆలోచన పొరపాటు! - దేశభక్తి! దేశస్వాతంత్ర్యం కోసం అసంఖ్యాకులైన స్త్రీ, పురుషులు తమ ఉద్యోగాలు, వృత్తివ్యాపారాలు త్యజించి, ఆస్తులను హారతి కర్పూరం చేసి, స్వాతంత్ర్య పోరాటంలోకి దూకారు. 'నా ఒక్కడి వల్ల ఏమవుతుంది!' అని వాళ్ళూ నీలాగే అనుకుని వుండి వుంటే?"

"నా ఆలోచన పొరపాటే!"

"అంతేకాదు 'నా ఒక్కడి వల్ల ఏమవుతుంది!' అని అనుకోవటమే భీరువుల లక్షణం! కార్యసాధకులు ధైర్యంతో ముందుకురుకుతారు తప్ప - నా వెంట ఎవరైనా వున్నారా, లేదా - అని వెనుదిరిగి చూడరు. ప్రారంభంలో నీకెవైనా ఇబ్బందులెదురైనా అవి నువ్వు 'వ్యక్తి'గా వున్నంతవరకే. 'వ్యక్తి' 'శక్తి'గా మారితే అందరూ నిన్ను గౌరవిస్తారు, కొందరు నిన్ను చూసి జంకుతారు! అలా - 'వ్యక్తి - శక్తి'గా మారి ఉద్యమ నేతలైన వారు మన మధ్యనే కొందరున్నారు. ఎవరో తెలుసా?"

"తెలుసు! 'నర్మదా బచావో' ఉద్యమనేత 'మేధాపాట్కర్', ప్రముఖ రచయిత్రి 'మెగసెసే అవార్డు గ్రహీత, గిరిజనోద్ధరణ ఉద్యమనేత 'మహాశ్వేతాదేవి', అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న 'అన్నాహజారే', పేరు ప్రఖ్యాతులేవీ ఆశించకుండా ఎన్నో ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్నవారూ ఉన్నారు!"

"వీళ్ళంతా వాళ్ళు పోరాటాలను వ్యక్తులుగా ప్రారంభించిన వారే! తర్వాత శక్తులుగా మారారు. ఉద్యమనేతలయ్యారు. వాళ్ళని ఆదర్శంగా తీసుకో!"

"అవుననుకో, కాని అప్పుడంటే పరాయి పాలన నుంచి దేశ విముక్తి కోసం సాగిన కల్లోల సాగర కెరటాల వంటి - మహోద్యమమది! ఇప్పుడా స్థాయి ఉద్యమం ఉద్భవిస్తుందా?"

"తప్పకుండా! స్వాతంత్ర్యం వచ్చినా నల్లదొరలు దాని ఫలాలను ప్రజలకు అందించడంలో ఘోరంగా విఫలం కావటమే కాకుండా స్వాతంత్ర్యాన్ని స్వాహాతంత్రంగా చేశారు! కొన్ని విషయాల్లో తెల్లదొరల పాలన కన్నా నల్లదొరల పాలన పరమ నికృష్టంగా వుంది! నేటి రాజకీయ వ్యవస్థ మీద కడుపు రగలని సామాన్య పౌరుడు లేడంటే అతిశయోక్తి కాదు! వీళ్ళే రేపటి ఉద్యమాలకు, విప్లవాలకు ఇంధనం! కావలసిందల్లా వాళ్ళని సక్రమ మార్గంలో నడిపే నేతలు!"

"వీళ్ళందరూ ఉద్యమంలో చేరతారా?"

"నిస్సందేహంగా! అందరూ నీతోపాటు వెంటనే రాజకీయాలలో చేరకపోవచ్చు. కాని కచ్చితంగా వారి వారి రంగాలలో వుంటూనే రాజకీయాలను ప్రశ్నిస్తారు. మార్పుకోసం వారి వంతుకృషి చేస్తారు. వాళ్ళు నీకు నైతికబలం ఇస్తారు! చివరకు వాళ్ళే నీతో చేతులు కలుపుతారు! తర్వాత మీ ఉద్యమం ఏ రూపం దాలుస్తుందో - మీ సచ్ఛీలత, కృషి, కర్తవ్యం, ధైర్యం, త్యాగాల మీద ఆధారపడి వుంటుంది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలనే ఆలోచన ప్రతి పౌరుడిలోను ఆవహింప జేసే ఏశక్తీ ఆ చైతన్యాన్ని అడ్డుకోలేదు!... 'ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజలకొరకు' అనే నిర్వచనానుసారం ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది!... నీ సందేహాలు సమసి పోయాయా?"

"ఆ! నీ సలహా ప్రకారం వెంటనే కార్యాచరణకు పూనుకుంటాను. నీరజ జ్ఞాపకాల ప్రవాహంలో పడికొట్టుకుపోతున్న నన్ను బయటికి లాగి, నా జీవితం సార్థకమయ్యే దేశసేవకు పురికొల్పి కర్తవ్య బోధ చేసినందుకు ధన్యవాదాలు! నిన్ను ఎన్నడూ విడిచిపెట్టను!"

"ఏవిటీ? నన్ను వేరు చేసి ధన్యవాదాలు చెబుతున్నావ్? నువ్వు నన్ను విడిచిపెట్టాలనుకున్నా, నిన్ను నేను విడిచిపెట్టను!' ఆత్మ ఎప్పుడూ మంచినే చెబుతుంది. 'ఆత్మప్రబోధం' విన్న వాడెవ్వడూ అపజయం ఎరుగడు! తథాస్తు! విజయోస్తు!" ❖

చట్టం తన పనిని తాను చేసుకుపోతున్నదా?

అంపశయ్య నవీన్

"ఏమిటిది? ఈ దేశం యేమైపోతోంది?"

"ఏమైపోతోంది?"

"ఏమైపోతున్నదో కనిపించడం లేదా?"

"ఏమీ అయిపోదు. ఇప్పుడు ఉన్నట్టే ఉంటుంది"

"ఉన్నట్టే ఉండటం అంటే?"

"షరా మామూలే..."

"షరా మామూలేనని ఉలుకూ పలుకూ లేకుండా మాట్లాడ్తావేమిటి? నిన్నగాక మొన్న ఏమైందో చూశావా?"

"ఏమైంది?"

"ఎక్కడో ఓ యాక్సిడెంటయ్యింది – ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదివే విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్నో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అతడా హాస్పిటల్లో చనిపోయాడు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఆ హాస్పిటల్ మీద దాడి చేసి బీభత్సాన్ని సృష్టించారు. ఆ హాస్పిటల్‌ను ధ్వంసం చేసిపారేశారు. ఆ హాస్పిటల్లో ఆ సమయంలో చికిత్స పొందుతున్న వందలాదిమంది రోగులు ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని బతికారు. కొందరు తీవ్రంగానే గాయపడ్డారు కూడా... ఏమిటిది? ఎవరో చేసిన తప్పుకు అమాయకులైన రోగుల మీద దాడి చెయ్యడం ఎంత అమానుషం!"

"ఈ దేశంలో ఇలాంటివి మామూలే కదా! ఎవరో కొందరు దుండగులు ఓ బస్సు కండక్టర్ మీద చెయ్యి చేసుకున్నారనుకో.. వెంటనే సిటీలో ఉన్న బస్సులన్నీ ఆగిపోతాయి... ఎక్కడెక్కడికో అర్జెంట్‌గా వెళ్ళాల్సిన ప్రయాణీకులంతా బస్సుల్లో చిక్కుబడిపోతారు. ఎవరో కొందరు ఓ ప్రభుత్వ హాస్పిటల్లో పని చేస్తున్న ఓ డాక్టర్ మీద చెయ్యి చేసుకున్నారనుకో... వెంటనే డాక్టర్లందరూ సమ్మె చేస్తారు."

"మొన్న జరిగిందదే కదా! ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు హాస్పిటల్ మీద దాడి చేస్తే ఆ క్షణం నుండి ప్రభుత్వ డాక్టర్లందరూ సమ్మె చేశారు. రోగుల్ని రోగుల మానానికొదిలేశారు."

"ఈ దేశంలో జరిగే ఇంకొక తమాషా ఏమిటో తెలుసా? ఎన్నికల్లో పోటీ చెయ్యడానికి టిక్కెట్టివ్వలేదని ఓ అభ్యర్థి తరఫువాళ్ళు వాళ్ళ స్వంత ఆఫీసునే ధ్వంసం చేస్తారు. టిక్కెటివ్వగానే వచ్చి మళ్ళీ అదే ఆఫీసులో మకాం వేస్తారు..."

"ఓ సినిమా స్టార్ అభిమానులు తమ అభిమాన హీరో నటించిన సినిమాను దొంగతనంగా సీడీల్లోకి ఎక్కిస్తున్నారని సీడీ షాపుల మీద దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ప్రతివాడూ తనకు ఏ చిన్న అన్యాయం జరిగిందని భావించినా చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటాడు. ప్రజల ఆస్తిని ధ్వంసం చేస్తాడు. అయినా యే చట్టమూ ఇలాంటి విధ్వంసానికి పాల్పడుతున్న వాళ్ళను శిక్షించదు. ఏమిటిది?

"ఇంత దారుణమైన, బాధ్యతారహితమైన సంఘటనలు, ఇంత తరచుగా మరే దేశంలోనూ జరగవనుకుంటాను. డాక్టర్లు, ఇంజనీర్లు లాంటి సమాజంలో ఎంతో బాధ్యతగా నడుచుకోవలసిన వాళ్ళు ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తించడం, ఇంత విధ్వంసానికి పాల్పడటం చూస్తే ఏంటోగా ఉంది."

"మన రాజకీయ నాయకులు పదే పదే చట్టం తన పని తాను చేస్తుందని ఉద్ఘాటిస్తుంటారు కదా! చట్టం తన పని తాను చేస్తున్న దాఖలాలు ఎక్కడా కనిపించవేమిటి?"

"అదే కదా ఈ దేశానికి పట్టిన దుస్థితి. చట్టాన్ని తన పనిని తాను ఎవరు చెయ్యనిస్తున్నారు? చట్టం పని చెయ్యడానికి ఎన్ని అడ్డంకులీదేశంలో... ఎన్ని చట్ట వ్యతిరేక పనులు చేసినా నీకు శిక్షపడదు. నీకు డబ్బు, హోదా, రాజకీయ నాయకుల అండ ఉన్నంతకాలం ఏ చట్టమూ నిన్ను శిక్షించలేదు. తప్పు చేస్తే శిక్ష పడకపోవడం, పన్నెండు హత్యలు చేసి కూడా మహారాజులా స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఈ దేశంలో లభిస్తుంది. నువ్వు ట్రాఫిక్‌రూల్స్‌ని అతిక్రమించవచ్చు. యాక్సిడెంట్లు చెయ్యొచ్చు. షూట్ చేసి చంపెయ్యవచ్చు. నీకేమీ కాదు. ఆఫీసుకేదో పనిమీద వచ్చిన వాడిని లంచం అడగొచ్చు. నీకేం కాదు. కోట్ల రూపాయల ఇన్‌కమ్ టాక్స్ ఎగవేయవచ్చు. నీకేం కాదు. కల్తీ సరుకులమ్మవచ్చు. తక్కువ తూకంతో అమ్మవచ్చు. ఇట్లా ఎన్నని చెప్పను. ఎంత నేరం చేసినా శిక్ష పడకపోవడం ఈ దేశంలోనే జరుగుతుంది. అందుకే ఈ దేశంలో నేరాలు యధేచ్ఛగా జరిగిపోతాయి. ఎంత చిన్న నేరం చేసినా వెంటనే ఆ నేరానికి తగిన శిక్ష పడితే ఇన్ని నేరాలు జరిగేవి కావు. ఈ దేశంలో డబ్బు, హోదా, రాజకీయ పలుకుబడి ఉన్నవాడికొక న్యాయం – అవి లేనివాడికొక న్యాయం. చట్టం ముందు అందరూ సమానులే అనేదొక పెద్ద బూటకం..."

"ఈ పరిస్థితి నుండి దేశానికి విముక్తి లేదా?"

"ఉంది... ప్రజలందరిలో చైతన్యం రావాలి... నేరం చేసిన వాడికి – వాడెంతటివాడైనా సరే – శిక్షపడాలని ప్రజలందరూ ఉద్యమించాలి. దేన్నైనా సహించే గాడిద లక్షణంలోంచి ఈ దేశ ప్రజలు బయటపడాలి. "తొండముదిరి ఊసరవెల్లి" అయినట్లు 'రౌడీముదిరి రాజకీయ నాయకుడై' మంత్రులవుతున్నారు. సామంతులవుతున్నారు. ఇలాంటి చట్టాతీత వ్యక్తులా చట్టాన్ని అమలు పరిచేది?"

"చట్టం తన పని తాను చేసుకెళ్ళుతోంది అనేది ఈ ప్రజాస్వామ్యపు ప్రాక్టికల్ జోక్ కదూ!" ఎంత చిన్న నేరం చేసినా ఎంతటి వాడికైనా శిక్ష తప్పదు అన్న భయమే ఉంటే నేరాలు ఇంత యధేచ్ఛగా జరగవు."

తల్లి శిక్షణ

పుప్పాల కృష్ణమూర్తి



అనగనగా ఓ గ్రామం. అక్కడ ఓ రైతు నివసిస్తున్నాడు. అతను ఓ గదిలో ధాన్యం నిల్వ వుంచుతాడు. ఆ గదిలో పిల్లి ఒక పిల్లను ఈనింది. దాన్ని ఎంతో ప్రేమగా సాకసాగింది. కాస్త పెద్దయ్యాక మాంసం తెచ్చి పెట్టి కాపాడుకోసాగింది. పిల్లకూనకు క్రమేపీ తల్లితో మాట్లాడ్డం, నడవడం వచ్చేసింది.

ఒకనాడు తల్లి ఆహారానికి వెళుతుండగా "అమ్మా! నాకూ నీలాగే నడవడం వచ్చేసింది. నీతో పాటు వచ్చి, నేనూ వేటాడతానే?" అంది గారాలు పోతూ పిల్లికూన.

"నడవడం వస్తే సరిపోదు. పరిగెత్తడం రావాలి. పరిగెత్తే ఎలుకల్ని ఎంతో ఒడుపుగా పరిగెత్తి పట్టుకోవాల్సి వుంటుంది. ఒక కలుగులో ఎలుక వుందని తెలుసుకోడానికి, చాలా సూక్ష్మ గ్రాహ్యత అవసరం. రంధ్రంలోంచి ఎలుక ఎప్పుడు వెలుపలకు వస్తుందో తెలుసుకోగలిగే నేర్పు వుండాలి. దాన్ని పట్టుకోవడం కోసం గంటల కొద్దీ కలుగు పక్కన మాటువేసి వుండాలి. అందుకు చాలా ఓపిక కావాలి. ఎలుక దొరికాక దాన్ని చంపడం కూడా ఒక టెక్నిక్కే. ఇక పిట్టల్ని చెట్టెక్కి పట్టడమన్నది ఎంతో నేర్పుతో కూడిన వ్యవహారం. ఇవన్నీ నీకు ముందు ముందు బోధిస్తాను. వేటలోని మెళకువలన్నీ బోధించాక నిన్ను నా వెంట తీసుకెళతాను. మా అమ్మ నాకు వేటలోని తత్వమంతా బోధించాకే, వెంట తీసుకెళ్ళింది. దానివల్లనే నేను చక్కటి వేట నేర్చుకుని, రోజూ ఏదో విధంగా ఆహారాన్ని సంపాదించగలుగుతున్నాను. అంతేగాదు. ఇప్పటివరకూ శత్రువుల చేతిలో పడకుండా క్షేమంగా బతకగలుగుతున్నాను. కాబట్టి నేను నేర్పే దాకా ఓపికపట్టు. ఇంక నీకు పూర్తి శక్తి రాలేదు. కాళ్ళలో బలం పెరగలేదు. వెలుపల కుక్కలు మొదలుకుని కొంతమంది మనుషుల వరకు మనకు అనేకమంది శత్రువులున్నారు. ముందు వాళ్ళ నుంచి, కాపాడుకోవడం తెలియాలి. నువ్విప్పుడే వేటాడాలని తొందరపడకు. నిన్ను తొందర్లోనే వేటకు తీసుకెళతాను. నేను వచ్చేదాకా కదలకుండా ఇక్కడే వుండు" అని బుద్ధులు చెప్పి వెళ్ళిపోయింది.

పిల్లికూన తల్లి చెప్పిన మాటల గురించే ఆలోచించసాగింది. "వేటాడాలంటే దానికీ ఒక తత్వముందా? వెలుపల మనకక్కాడా శత్రువులున్నారా? అలాగే మిత్రులు కూడా వుంటారా? వీళ్ళందరినీ ఎప్పుడు చూస్తానో..? అమ్మ ఎప్పుడు నాకు వేట గురించి బోధిస్తుందో? నేనెప్పుడు వేటకు వెళతానో?" అని ఆలోచిస్తూ తల్లి కోసం ఎదురు చూడసాగింది.

ఇంతలో ఒక ఎలుక పిల్ల, పిల్లికూన వైపు పరిగెత్తుకుంటూ వచ్చింది. చూడగానే హుషారైన పిల్లి పిల్ల గభాల్న వెళ్ళి దాన్ని రెండు కాళ్ళతో పట్టేసింది. "అమ్మ నాకు వేట గురించి చెప్పకుండానే మొదటిసారిగా ఒక ఎలుకను స్వంతంగా వేటాడాను. 'నీవెంట వచ్చి వేటాడతానే అమ్మా' అంటే ఇంత పెద్ద పురాణం చెప్పింది. ఈ మాత్రం దానికి అంత ఫిలాసఫీ ఎందుకు? అమ్మ రానీ అడుగుతాను" అనుకోసాగింది.

ఇంతలో నాలుగు ఎండు చేపల్ని నోట కరుచుకుని వచ్చి తన పిల్ల ముందు పడేసింది తల్లి.

"అమ్మా! నువ్వు చెప్పేవన్నీ వట్టి పసలేని మాటలు. నువ్వు వేట గురించి చెప్పకుండానే ఎలుకను పట్టుకున్నాను. కావాలంటే చూడు" అని తను పట్టుకుని దాచిన ఎలుక మీద నుంచి రెండు కాళ్ళూ తీసింది పిల్లికూన.

అప్పటిదాకా భయంతో, కాళ్ళకింద వున్న ఎలుక రివ్వున పరిగెత్తసాగింది. బిత్తరపోయిన పిల్లికూన గుడ్లప్పగించి చూడసాగింది. మరొక్క క్షణమైతే కలుగులో దూరిపోయేదే. కానీ, తల్లిపిల్లి వేగంగా, ఎలుకవైపుకు దూకి.. కాలితో అదిమి పట్టి.. దాని నడుము మీద కొరికి కూన దగ్గరకు తెచ్చింది. "చూశావా? నేను చెప్పకుండానే వేటాడ్డం నేర్చుకున్నానన్నావు. కాని ఎలుకను పట్టుకోగానే, నడుము మీద గట్టిగా కొరికి కాళ్లతో పట్టుకోవాలి. దాంతో సగం చచ్చి పరిగెత్తలేక నీకాళ్ళకాడే పడుంటుంది. మెడ దగ్గర కొరికితే పూర్తిగా చచ్చి పోతుంది. ఇదేమీ తెలీకుండా, దొరకగానే సంతోష పడి, తల్లి చెప్పేదంతా బూటకమని కొట్టేశావు. ఇప్పటికైనా వేటలో పెద్దవాళ్ళు చెప్పేది ముందు వినాలి. ఆ పిదప నేర్చుకోవాలి. అర్థమైందా?" అంది తల్లి.

బుద్ధిగా బుర్రూపింది భంగపడిన పిల్లికూన. అలా తల్లి శిక్షణలో చక్కటి వేటగాడయ్యింది. ✤



వి'చిత్రం'

హాయ్ నేస్తాలూ! ఈ వారం మీ ముందుకు వచ్చిన వి'చిత్రం' చూశారుగా. అందులో ఒకామె తన పిల్లలకు ఎంచక్కా కప్పులతో బ్రెడ్డు, పాలు ఇస్తోంది. కాని ఆమెకు ఐదుగురు పిల్లలు కనిపించలేదు. వారి కోసం ఆమె ఎంతో వెతికింది. అయినా కనిపించలా. మరి మీరు కనిపెట్టండి వాళ్లని. దొరకలేదా! సమాధానం కావాలంటే పైనే వుంది. పుస్తకం తిరగేసి చూడండి.

జవాబు

తల్లి వెతుకుతున్న పిల్లలు పూర్తిగా కనిపించరు. వారి తలలు మాత్రమే వుంటాయి. మీకు కనిపించలేదా! అయితే చెప్పేస్తున్నాం ఒక పిల్లవాడి తల తల్లి టోపీమీద వుంది. రెండోది ట్రే కి కొద్దిగా పైన వుంది. మూడోది తల్లి కప్పుకున్న శాలువాకి వుంది. వీపు మీద కనిపిస్తోంది. నాలుగో పిల్లవాడి తల ఆమె కట్టుకున్న ఏప్రాన్ మీద వుంది. ఐదో బిడ్డ తల కూడా ఆమె ఏప్రాన్ మీదే మోకాళ్ల మీద వుంది. కనిపించాయా!

పడవ ప్రయాణం

హేయ్! మీకు ఇంగ్లీషు బాగా వచ్చని తెలిసింది నిజమేనా! మరయితే మీరంతా ఇంగ్లీషుపజిల్‌కి సమాధానాలు రాసి పంపాలి. ఓకేనా!

ఇంగ్లీషు పజిల్-12

C	H	A	P	P	Y	B	O	A	T	R	R	C
B	O	D	W	K	L	S	U	B	T	D	W	D
R	M	H	A	T	O	G	E	S	I	O	A	A
W	E	Y	T	O	V	D	O	A	M	L	T	V
C	M	E	S	S	E	K	M	D	E	P	E	Z
B	C	R	R	T	A	L	O	R	C	S	R	P
Y	M	S	O				M	X	W	E	M	L
D	A	D	T				L	O	B	A	P	T



బొమ్మలో కనిపిస్తోందే ఆ అమ్మాయి పేరు టింకూ. వాళ్ల నాన్నకు సముద్రంలో షికారు చెయ్యడమంటే చాలా ఇష్టం. అందుకని ఆయన ఖాళీ సమయంలో పడవ వేసుకుని షికారు చేస్తుంటారు. మరి ఈ పడవ షికారుకు సంబంధించిన కొన్ని పదాలు ఆ గళ్లల్లో వున్నాయి. అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ... వున్న ఆ పదాలను కనిపెట్టి కార్డుమీద రాసి మాకు పంపాలి. అప్పుడు ఎంచక్కా ప్రచురిస్తాం. మా చిరునామా: **ఇంగ్లీషు పజిల్**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పజిల్-10కి సమాధానాలు రాసినవారు(పేరు పక్కన వున్న నెంబరు వారు గుర్తించిన పదాల సంఖ్య)

డి.యమున (6), 6వ తరగతి, ఖమ్మం. **జి.విజయ (9)**, ఈమని. **కె.కరుణాకర్ (6)**, 8వ తరగతి, భువనగిరి, నల్లగొండ. **టి. వసుంధర (5)**, 6వ తరగతి, కోతివానిపాలెం.

పజిల్-11 సమాధానం

ASH	FIR	PECAN
ASPEN	HICKORY	PINE
CEDAR	JUNIPER	REDWOOD
COTTONWOOD	MAPLE	SPRUCE
CYPRESS	MULBERRY	WALNUT
ELM	OAK	WILLOW

పిగ్గీ చేద్దామా!

నేస్తాలూ! ఇవాళ మీకు పేపర్‌తో పిగ్గీ తయారు చేయడం ఎలాగో చెప్దామనుకుంటున్నాం. పిగ్గీ అంటే తెలుసుగా. పంది పిల్ల. అబ్బో చాలా మంది చిన్నారులు సంతోషంతో గెంతుతున్నారు. అందుకని ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా చెప్పేసుకుందామే!

ముందు మీరు చతురస్రాకారంలో వున్న పేపర్‌ను తీసుకోండి. దాన్ని ఒకటవ బొమ్మలో చూపించిన విధంగా పట్టుకోండి. తర్వాత మధ్యకు మడవండి. అప్పుడు త్రిభుజాకారపు కాగితం మీ చేతిలో వుంటుంది. మడతలు జాగ్రత్తగా నీటుగా వేయాలి సుమా!

ఇప్పుడు మూడవ బొమ్మను చూడండి. అందులోలాగా రెండు చివరల త్రిభుజాకారంలో కాగితాన్ని కిందకు మడవండి. ఇవి పిగ్గీ చెవులన్నమాట.

తర్వాత నాల్గవ బొమ్మను పరిశీలించండి. రెండు చెవుల మధ్య కాగితం వుందికదా. దాని కిందభాగంలో కొద్దిగా పైకి మడవండి. అంతే... పిగ్గీ తల తయారైనట్టే.

ఇహ చివరిగా ఐదవ బొమ్మలోలాగా పిగ్గీ గారికి కళ్లు, ముక్కు గియ్యాలి. అంతేకాదు. మీకు నచ్చిన రంగులు కూడా అద్దొచ్చు. దాంతో ముద్దులొలికే పిగ్గీ మీ చేతుల్లో వుంటుంది. ఇలాంటి కొన్ని పిగ్గీలను చేసి మీ గదిలో గోడమీద అతికించండి. అదురుద్దీ.

మీ అందరికి ఈ పేపర్ పిగ్గీ నచ్చిందను కుంటున్నాం. వచ్చే వారం మీకోసం మరో మాంచి బొమ్మను ఎలా తయారు చెయ్యాలో చెప్తామే. మరి ఎదురు చూస్తారుగా.



వీరి వీరి గుమ్మడిపండు... వీరి పేరేమి?

చిన్నారులూ!

ఈ వారం 'వీరి వీరి గుమ్మడి పండు వీరిపేరేమి'లో ఓ సైంటిస్టు తాతయ్య వచ్చారు. ఫొటో చూడగానే ఆయనెవరో కనిపెట్టేసే వుంటారు. ఇప్పుడు మీరు యమ అర్జంటుగా ఏం చెయ్యాలంటే... కార్డు తీసుకుని ఆయన పేరు రాసి పోస్టు చెయ్యాలి. సరైన జవాబు రాస్తే... మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మా చిరునామా: **వీరి పేరేమి?** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్‌నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

సరైన సమాధానం రాసినవారు

బి.సృజన, 7వ తరగతి, గీతాంజలి హై స్కూల్, చిక్కడపల్లి, హైదరాబాదు. **కె.హిమబిందు**, 8వ తరగతి, **కె.మధుబిందు**, 6వ తరగతి, కోడూరు, గుంటూరు. **బి.మధుసూధన్**, 10వ తరగతి, **ఎమ్. విజయకుమార్**, 8వ తరగతి, చీరాల. **ఎల్. కరుణాకర్**, 9వ తరగతి, ఇంకొల్లు, ప్రకాశం. **బి. జయకృష్ణ**, 8వ తరగతి, మెదక్. **బి.బాలాజీ**, 7వ తరగతి, అశోక్ నగర్, హైదరాబాదు.

గతవారపు జవాబు: అబ్రహాం లింకన్

చిన్నారి చిత్రకారులు

జి.పోలయ్య, 10వ తరగతి, భీంపురం, శ్రీకాకుళం.



కె.ఉదయ్‌కుమార్, 6వ తరగతి, శివ శివానీ స్కూల్, నల్గొండ.



ఎమ్. లక్ష్మీ సుభద్ర, 7వ తరగతి, అభ్యుదయ హై స్కూల్, చిక్కడపల్లి, హైదరాబాదు.

ఎలా చేరాలబ్బా...!

నేస్తాలూ! మీరంటే అందుకేనర్రా మాకు అంత ఇష్టం. బొమ్మ చూడంగానే పెన్ను పట్టుకుని రెడీ అయిపోయారు. అలా వుండాలి పిల్లలంటే.

సరేగాని పక్కన ఓ పజిల్ ఇచ్చాం కదా! ఇందులో ఒక పిల్లి ఒక ఎలుక వున్నాయి. పిల్లేమో ఎప్పుడెప్పుడు ఆ ఎలుకను తిందామా? అని ఆశగా చూస్తోంది. కానీ పాపం ఎలుక పరిస్థితే దీనంగా వుంది. కానీ పిల్లికి మాత్రం ఎలుకను చేరే దారి తెలీలా. మీరు కనుక్కోండి చూద్దాం.



రజితం

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

రాళ్ళు కొడుతున్న చప్పుడు కొండల్లో ప్రతిధ్వనిస్తోంది. కూలీలు పెద్ద రాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా చేయడంలో నిమగ్నమై ఉన్నారు.

వరంగల్ జిల్లా మొగుళ్ళపల్లి మండలం రాఘవరెడ్డిపేట గ్రామానికి సమీపంలో ఉన్న ఆ రాళ్ళ క్వారీలో కూలీలు కొడుతున్న సుత్తిదెబ్బలు లయబద్ధంగా వినిపిస్తున్నాయి.

చాలామంది కుటుంబాలుగా వచ్చి రాళ్ళు కొడుతుండగా, ముక్కలైన రాళ్ళను కుప్పలుగా చేసి మరికొంతమంది టిప్పర్లలో లోడింగ్ చేస్తున్నారు. ఎవరూ ఎవరికీ పని చెప్పకపోయినా కార్యక్రమమంతా యాంత్రికంగా సాగిపోతూనే ఉంది.

క్వారీ దగ్గర పెద్ద బండరాయి వద్ద పెరుమాండ్ల సారయ్య, తిరుపతమ్మ దంపతులు కూర్చున్నారు. రాళ్ళు కొడుతున్న భర్తకు ఆమె సహకారాన్ని అందిస్తోంది. అలిసిపోయి సారయ్య సేదతీరే సమయంలో తిరుపతమ్మ రాళ్ళను కుప్పలుగా చేస్తోంది. నిత్యకృత్యంగా జరుగుతున్న ఆ పనిలో వారికి విశ్రాంతి కనిపించడం లేదు.

ఎండాకాలంలో సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు.

అతడి శ్రమకు తొడుక్కున్న బనియను మొత్తం చెమటతో తడిచిపోయింది.

“మంచి నీళ్ళియ్యనా?” తిరుపతమ్మ భర్తను అడిగింది.

భార్య మాటలకు సారయ్య సుత్తిని పక్కన పడవేశాడు... “ఇందాకట్నుంచి దాహం అవుతోంది... ఆగితే పని పూర్తికాదని అడగలేదు....” అన్నాడు.

అతని మాటలు పూర్తికాకముందే తిరుపతమ్మ ఆ పక్కన దూరంగా ఉన్న పాకలలోకి దూరి మాసిపోయిన వాటర్ బాటిల్‌ను తీసుకువచ్చి అందించింది.

సారయ్య గటగట తాగి తిరుపతమ్మకు బాటిల్‌ను తిరిగి అందించాడు. ఆమె కూడా దాహం తీర్చుకొంది.

“సాయంత్రానికి లోడు రాళ్ళు కొట్టాలి. అలా అయితేనే ఎంతోకొంత మిగులుతుంది. ఈ రాళ్ళు సాయంత్రానికి పంపించాల. పని పూర్తవుతుందో లేదో తెలియదు” అన్నాడు.

“ఎంత కష్టమైనా నీదే... పిల్లలేమో పని చేయలేని వాళ్ళయిపోయారు. అయినప్పటికీ మనకు తప్పడం లేదు. రెండు రోజుల నుంచి ఒకటే తలనొప్పి.. తలకు గుడ్డ చుట్టుకున్నా తలపోటు తగ్గడంలేదు...” తిరుపతమ్మ మాటల్లో ఆవేదన కనిపించింది.

సారయ్య ఆమె దగ్గరికి వచ్చాడు... “సాయంత్రం మందుల కొట్టుకు వెళ్ళి మాత్రను అడిగి తెస్తాను... అంతవరకూ కాస్త ఓర్చుకో.. పిల్లలంతా చిన్నవాళ్ళు... మనం కష్టపడి వాళ్ళను ఆదుకోవడం తప్ప వారు మనకు అందిరారు కదా?”

సారయ్య గొంతులో అదోలాంటి జీర...

ఇంతలో రజిత అక్కడికి వచ్చింది.

తల్లిదండ్రులిద్దరూ రాళ్ళు కొట్టడం మాని మాటల్లో పడటం గమనించి – “నాన్నా! సాయంత్రానికి ట్రాక్టరు లోడు ఎలాగైనా కావాలని నర్సిరెడ్డి కబురు పంపారు. ఆ విషయం చెప్పడానికే వచ్చాను..” అంది.

“ఎంత కొడుతున్నా తిరగడం లేదు. సాయంత్రంలోగా లోడు రాళ్ళు అవుతాయో లేదో నాకూ సందేహంగా ఉంది...” అని భార్య వైపు తిరిగి... “మాటల్లో పడి రాళ్ళు కొట్టడం లేదు” అంటూ సుత్తి అందుకున్నాడు. తిరుపతమ్మ అతనికి సహాయం చేయడానికి సిద్ధపడింది.

రజిత కూడా తల్లిదండ్రులు వద్దని అంటున్నా ముక్కలైన రాళ్ళను ఏరి ఒక వద్దకు కుప్పగా చేర్చింది.

ఆ సాయంత్రం నర్సిరెడ్డి ట్రాక్టరు పంపించాడు.

రాళ్ళను దగ్గరుండి తట్టల్లో ఎత్తి ట్రాక్టరు డిక్కీలో లోడు చేశారు. అప్పుడు కూడా తల్లిదండ్రులకు రజిత సహాయ పడింది.

“దీనికి చదువు అబ్బలేదు. కాని ఇటువంటి పనుల్లో మాత్రం అందరికన్నా ముందుంటుంది!” తిరుపతమ్మ కూతుర్ని మెచ్చుకుంది.

ట్రాక్టరులో రాళ్ళన్నీ లోడింగ్ చేసిన తర్వాత తల్లిదండ్రులు సారయ్య, తిరుపతమ్మ అదే ట్రాక్టర్‌పై ఎక్కి రాళ్ళ గుట్టపై కూర్చున్నారు. ఉదయం తెచ్చుకున్న రెండు సిల్వరు క్యారేజీలు తమ పక్కన పెట్టుకున్నారు. రజిత కూడా వారి పక్కన కూర్చుంది. రాళ్ళ ట్రాక్టరు రాఘవరెడ్డిపేట వైపు కదిలింది.

* * *

రాఘవరెడ్డిపేటలో పెరుమాండ్ల సారయ్య, తిరుపతమ్మలు కూలినాలి చేస్తూ జీవిస్తున్నారు. గృహ నిర్మాణ పనులకు ఉదయాన్నే కలిసికట్టుగా వెళ్ళడం తిరిగి రావడం వారిద్దరికీ అలవాటు. కూలిగా వచ్చిన డబ్బులతో కలోగంజో తాగి బతికేవారు.

ఆ గ్రామంలో వారికొక ప్రత్యేకత ఉంది.

ఏ పనికి అయినా భార్యభర్తలిద్దరూ కలిసి కట్టుగా వెళ్ళేవారు. ఆడ, మగ కూలీల రేట్లలో తేడా ఉన్నప్పటికీ ఒకే విధంగా పని చేసేవారు.

వారికి అయిదుగురు సంతానం.

ఆడవాళ్ళలో లక్ష్మి, సంధ్య మూగ, చెవిటివారు. పుట్టుకతోనే వారు వైకల్యంతో ఉండటంతో సారయ్య వారి పోషణ బాధ్యతలను ప్రత్యేకంగా చేపట్టాడు.

సునీత, రాజశేఖర్‌లు చిన్నపిల్లలు.

అందరికన్నా రజిత పెద్దది.

ఇంటిలో పిల్లలందరూ అంతోఇంతో చదివినప్పటికీ రజితకు చదువు అబ్బలేదు.

తిరుపతమ్మ వంట చేయడం నేర్పించింది.

తల్లిదండ్రులు ఇద్దరూ ఉదయాన్నే

కూలికి వెళ్ళిపోయి ఏ సాయంత్రమో తిరిగొచ్చేవారు. అంతవరకూ ఇంటిలో ఉన్న పిల్లలందరి సంరక్షణ బాధ్యత రజిత వహించేది.

మాట్లాడలేని, వినలేని సంధ్య, లక్ష్మిలకు ఆసరాగా ఉండటమే కాకుండా తమ్ముడ్ని, మరో చెల్లిని స్కూలుకు పంపించేది. మధ్యాహ్నం అందరికీ తనే వంట చేసేది. చిన్న వయసు అయినప్పటికీ ఆరిందలా అన్ని పనులూ చాకచక్యంగా చేసి పెట్టేది.

ఆ రోజుల్లో రాఘవరెడ్డి పేట గ్రామాన్ని ఆనుకొని ఉన్న రాళ్ళకొండ క్వారీగా తయారైంది. కంకర రాళ్ళుగా దానిని గుర్తించడంతో క్వారీగా నిర్ణయించారు. అందులో రాయి నిర్మాణాలకు ఉపయోగపడుతుందని నిర్ధారించారు.

అంతవరకూ కూలీలుగా ఉన్న సారయ్య, తిరుపతమ్మ దంపతులు క్వారీ కార్మికులుగా మారిపోయారు. ఇంటి నిర్మాణ పనులకు వెళ్ళకుండా రాళ్ళు కొట్టే పనిలో కుదిరిపోయారు.

ఎవరి ఓపిక మేరకు రాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా చేసి అమ్ముకోవడం అక్కడ వృత్తిగా తయారైంది. లోడు రాళ్ళను కుప్పగా చేసినట్లయితే వెయ్యి రూపాయలు ధర పలుకుతుంది. వారం రోజులు ఇద్దరు మనుషులు కష్టపడినట్లయితే ఒక లోడు రాళ్ళు తయారవుతాయి. ఈ విధంగా సారయ్య రాళ్ళు కొట్టడం, కూడబెట్టడంతో సిద్ధహస్తుడయ్యాడు. ఈ రాళ్ళను ట్రాక్టరు మీద వేసి తీసుకుపోవడం, కావలసిన వారికి అమ్మకాలు చేయడం జరిగేది.

తల్లిదండ్రులిద్దరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రాళ్ళు కొట్టడం, ట్రాక్టరు కోసం ఎదురుచూడటం, లోడు చేసి తీసుకువెళ్ళడం రజిత చూసేది. అంతవరకూ సిద్ధంగా ఉన్నప్పటికీ ట్రాక్టరును నడుపుకుని తీసుకువచ్చే డ్రైవర్ల కొరత వల్ల సరుకు చాలాకాలం వృధాగా ఉండిపోయేది.

రజిత మనసులో అదే విషయం మెదిలేది.

* * *

"నాన్నా! నేను ట్రాక్టరును నడుపుతాను. నాకు నేర్పించవూ?" రజిత తండ్రిని అడిగింది.

కూతురు మాటలు విని సారయ్య "నువ్వా?... ట్రాక్టర్ నడుపుతావా?" విస్మయాన్ని వ్యక్తపరిచాడు.

"అవును నాన్నా! ఆడపిల్లలు సైకిళ్ళు, స్కూటర్లు, కార్లు నడిపేస్తున్నారు. ట్రాక్టరు ఎందుకు నడపకూడదు?" ప్రశ్నించింది.

సారయ్య ఏమీ మాట్లాడలేకపోయాడు.

"నువ్వూ.. అమ్మా రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతుంటే ఏదోలా ఉంది. సంపాదన అంతంత మాత్రంగా ఉన్న మన కుటుంబాన్ని ఆదుకోవాలని ఉంది. నేను చిన్నపిల్లనే కావచ్చు. కానీ మన ఇంటిలో పిల్లలందరిలో పెద్దదానిని. అందుకే నిన్నిలా అడుగుతున్నాను!"

"ఏం చేస్తావు?"

"ఈ క్వారీలో కొడుతున్న రాళ్ళు, కంకర ఎవరికి అమ్మాలన్నా కష్టం అవుతోంది. ఇక్కడి నుంచి ట్రాక్టరు ద్వారా తీసుకువెళితే మంచి ధర వస్తుంది. ప్రస్తుతం ట్రాక్టరు డ్రైవర్ల కొరత ఉంది. అందుకే ఆ పని చేయాలని అనుకుంటున్నాను–" అంది.

ఆమె మాటలకు సారయ్య ఏమీ అనలేకపోయాడు.

"నేను ఒకప్పుడు ట్రాక్టరు డ్రైవింగు నేర్చుకుని కొంతకాలం పని చేశాను. నా అనుభవంతో నీకు నేర్పుతాను. తప్పకుండా మంచి డ్రైవర్‌వవుతావు. నీ కోసం అయినా మన నర్సిరెడ్డి గారి ట్రాక్టరడిగి నీకు నేర్పిస్తాను" అన్నాడు.

ఆ విధంగా కృషి చేశాడు.

రోజూ రాళ్ళను ట్రాక్టరు ద్వారా తీసుకెళ్ళి అప్పగించే పనిని తానే తలకెత్తుకున్నాడు. ట్రాక్టరు నడపడం వచ్చు గాబట్టి పక్కన రజితను కూర్చోబెట్టుకొనేవాడు.

స్టార్టు చేయడం, గేర్లు వేయడం... సన్నని రోడ్ల వెంబడి మలుపు తిప్పడం వంటి విషయాలను నేర్పించాడు. అందులో మెళుకువలను కూడా తెలియజేసేవాడు.

నాలుగు రోజుల తర్వాత స్టీరింగ్ అందుకుంది రజిత. మొదట చాలా భయం వేసింది.

అంతబరువుతో మలుపుతిప్పడం కష్టం అయ్యింది.

తర్వాత క్రమక్రమంగా అందులో మెళుకువలను తెలుసుకొంది. ఏయే సమయాల్లో నెమ్మదిగా వెళ్ళాలా అన్న విషయం గ్రహించింది.

రజిత ట్రాక్టరు నడుపుతుంటే అందరూ ఆశ్చర్యంగా చూసేవారు. తర్వాత అలవాటు అయిపోయింది. ఆమె ఎక్కడైనా, నడుచుకుని కన్పిస్తే "ఏమే రజితా! ట్రాక్టర్ తోలడానికి పోలేదా?" అని గ్రామస్తులు పలకరించేవారు.

నర్సిరెడ్డి ట్రాక్టర్‌కు పర్మినెంట్ డ్రైవర్ అయిపోయింది.

క్వారీ రాళ్ళను లోడింగ్ చేసుకుని కావలసిన వారి ఇళ్ళకు తీసుకెళ్ళి అందించేది. అనేక గ్రామాల నుంచి ఆర్డర్లు తీసుకుని మరీ సరఫరా చేసేది. చుట్టుపక్కల తెలిసిన వాళ్ళందరూ రజిత ట్రాక్టరునే పిలిచేవారు.

వెంటవెంటనే ఏ ప్రాంతానికైనా రవాణా చేసేది. దీంతో రజిత నడిపే ట్రాక్టరుకు కూడా డిమాండు పెరిగి పోయింది.

* * *

మహిళలు ఎవరూ చేయలేని పనిని చేస్తూ కుటుంబాన్ని ఆదుకుంటున్న రజిత జీవితం ఎంతో మందికి ఆదర్శ ప్రాయంగా తయారైంది. వరంగల్ జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో అనేక గ్రామాల ప్రజలు ఆమె కృషిని మెచ్చుకుని తమకు ఏ అవసరం వచ్చినా ఆమెకే కబురు పంపేవారు.

సాధారణంగా కారును అద్దెకు నడిపే యజమానులు డ్రైవర్లకు జీతం అందిస్తూ పూర్తి బాధ్యతను వారికే అప్పగిస్తుంటారు. అవసరమైన బేరాలను వారే వెతుక్కునేలా చేస్తారు. రజిత ట్రాక్టరు డ్రైవరుగా ఉండటంతో ఆమె కూడా ఇదే బాధ్యతను స్వీకరించింది. ఆమెకున్న పరపతి కారణంగా ట్రాక్టరు ముందుగా బుక్ అయిపోయేది. ఏ రోజు ట్రాక్టరు కావాలో ముందుగా తెలియజేసి అడ్వాన్సు ఇచ్చినట్లయితే ఆ రోజు రజిత వారి పనిని చేసిపెట్టేది.

రజిత కారణంగా ట్రాక్టరుకు బేరాలు వచ్చేవి.

నర్సిరెడ్డి కూడా ఎంతో ఆనందించేవాడు.

2003 మేడే నాడు.

రజిత సేవలను గుర్తించి గ్రామస్తులంతా ఆమెను సన్మానించారు. ఎవరూ ఇష్టపడని ట్రాక్టర్ డ్రైవర్ వృత్తిని ఎన్నుకోవడం పట్ల అభినందించారు. ఏ పనీ చేయలేకపోతున్నామని నిరాశ పడుతున్న నిరుద్యోగులు రజిత జీవితాన్ని చూసి ఎంతో నేర్చుకోవాలని కోరారు.

కొంతమంది ప్రశంసలతో ముంచెత్తారు.

అందరి మాటలు వింటున్న రజిత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. వారి అభిమానానికి ఎలా సమాధానం చెప్పాలో ఆమెకు తెలియలేదు.

ఆమెను మాట్లాడమని బలవంతం చేశారు.

రజిత లేచి నిల్చుని – "నేను చదువుకోలేదు. బాగా మాట్లాడలేను... తల్లిదండ్రులు కష్టపడుతుంటే చూడలేకపోయాను. ఏ పని అయినా చేయాలని అనుకున్నాను. నాకు అందుబాటులో ఉన్న ఉద్యోగం ఇదే... అందుకే నాన్న ద్వారా డ్రైవింగ్ నేర్చుకున్నాను... నేను ఆదర్శవంతురాలినని చాలామంది చెప్పారు. అవునో కాదో నాకు తెలియదు. కాని తల్లిదండ్రుల్ని ఆదుకోవాలి. విలక్షణమైన వృత్తి చేయాలని ట్రాక్టర్ డ్రైవర్‌ని అయ్యాను!" అంది.

చప్పట్లుకొట్టి అందరూ హర్షధ్వానాలు చేశారు. ❖

మీరేమంటారు ?

లక్ష్మి

సినిమాల్లో మారువేషాలు... ఎంతో విడ్డూరంగా వుంటాయి!

నువ్వే నేనని నేనే నువ్వని రెండున్నర రీళ్ళు పాడుకుంటూ ఆడుకుంటో వుంటారు హీరోహీరోయిన్లు. ఇద్దరంకూడా ఒకటే సుమా అని చివరి చరణం చివరి లైన్లో ఒట్టు కూడా వేసుకుంటారు!

అట్లాంటిది–

హీరోగారు చిన్న మీసం అతికించుకుని రాధాదేవిగారంటే మీరేనా అని అడిగితే...మీరెవరూ అని ఆశ్చర్యంగా చూస్తుంది హీరోయిన్ !

థియేటర్లో–

పిల్లల్తో సహా అతను ఫలానా అని గుర్తించగలరు. గుర్తిస్తారు కూడాను. అల్లాంటిది...అతని చేతిలో చేయి వేసి డ్యూయెట్లు పాడిన హీరోయిన్ మాత్రం అతన్ని గుర్తించలేదు ఖర్మ!

మీసం తగిలించుకుంటే చాలు–

మనిషి మారిపోయినట్టేనని సినిమా రూలు!

ఈ దిక్కుమాలిన రూలుతో వళ్ళు మండి పోయిన వసంత సినీఫిలాసఫీ వివరించింది...

నిజమే! హీరోలెంతమందిని గుర్తుపెట్టుకుంటుంది? ఒకళ్ళా ఇద్దరా? పొద్దున్నొకడు. మధ్యాన్నం ఒకడు. రాత్రి మరొకడు. ఇట్లా షిఫ్టు ప్రకారం ఒకేరోజు ముగ్గురు హీరోల్తో పనిచేసే హీరోయిన్‌కి– అదే సినిమానో, కథేవిటో...ఆ కథలో ఈ హీరోని ప్రేమించిందో...ఇకముందు ప్రేమిస్తుందో ఏం గుర్తుంటుంది? ప్రత్యేకించి మీసం అతికించుకోకుండానే...రాధాదేవి మీరేనా అని అడిగినా...తమరెవరు? మీకూ నాకూ మధ్య గడిచిన కథేవిటని హీరోని ప్రశ్నించినా తప్పులేదంటుంది వసంత.

హీరోయిన్ని వదిలేయండి. సినిమాల్లో విలన్ కూడా వుంటాడు. ఘోరమైన తెలివితేటల్తో ఎంతో జాగ్రత్త పడుతుంటాడు. అంతర్జాతీయ ముఠాలెన్నిటితోనో సంబంధాలు పెట్టుకుని వుంటాడు. గాలిని పీల్చి గుణం చెప్పేయగల గండరగండడు!

అల్లాంటి విలన్ కూడా హీరోగారు పెట్టుకున్న బెత్తెడు గడ్డంచూసి బెల్లా కొట్టి– అతన్ని తన ముఠాలో చేర్చుకుని కొంపమీదికి తెచ్చుకుంటాడు.

బెత్తెడు గెడ్డానికే పల్టీకొట్టిన అర్భకుడు వీడేం విలన్నని విసుక్కుంటే మనకళ్ళు పోతాయి. కథకి తలొంచాలేగాని లాజిక్కులు లాగితే సినిమావాళ్ళు క్షమించరు!

సినిమాల సంగతి ఎట్లా అఘోరించినా–

నిత్యజీవితంలో మారువేషాలకు చెప్పుకోతగ్గ చరిత్రే వుంది. తిరుగుబాటు ఉద్యమంలో పాల్గొన్న నాయకులనేకమంది– ప్రభుత్వానిక దొరక్కుండా మారువేషాల్తో బతికిన ఉదంతాలు కోకొల్లలు!

పోలీసు సూపర్నెంటు బంగళాకి మారువేషంలో వెళ్ళి...ఆ యింటో ఆడవారికి గాజులు తొడిగిన ఉదంతాలున్నాయి. వాళ్ళ చేతులు చూసి జాతకాలు చెప్పిన ఘట్టాలున్నాయి. వాళ్ళింటికి నీళ్ళు మోసిన సన్నివేశాలున్నాయి. ఇవన్నీ సినలైన మారువేషాలు. ఛాలెంజీ వేషాలు!

అంతేగాని–

మీసాలు అతికించుకున్నంత మాత్రాన అవతల వ్యక్తి చవటైపోతాడనుకుంటే...అది సినిమా అవుతుంది అంతే! అల్లాంటి పిచ్చివేషాలకు పచ్చిజీవితం అవకాశం యివ్వదు!

సందర్భం వచ్చింది గనక ఒక చిన్ని సంఘటన...

మా కాలేజీలో ఆర్కిమెడిస్ అనే కుర్రవాడుండేవాడు. అతని సొంతపేరు చాలామందికి తెలీదు. ఆ రోజుల్లో అతను రోజుకో వేషం వేసేవాడు. ఆడపిల్లల్ని ఏడిపించడంలో అతను ఫస్టు!

అతని అల్లరి మా ఎకనామెక్సు లెక్చరర్ దృష్టికి వచ్చింది. ఊదేస్తాను జాగ్రత్త అని క్లాసులనే ఆర్కిమెడిస్‌కి అల్టిమేటమిచ్చేరు!

ఒకరోజున ఎకనామిక్స్ లెక్చరర్ తన గడ్డానికి ప్లాస్టరు అంటించుకుని క్లాసుకి వచ్చేరు. రేజర్ గాయం చేసిందేమో అనుకున్నాం. ఆర్కిమెడిస్సే బార్బరు వేషం కట్టుకుని మేస్టారి గడ్డానికి గాటు పెట్టేడని ఆ తర్వాత మా అందరికీ తెలిసింది. మేస్టారిక్కూడా తెలిసింది!

అయితే ఆర్కిమెడిస్ అల్లరికి మేస్టారు కళ్ళెర్ర చేయలేదు. అతని పనితనానికి మెచ్చుకున్నారు. మారువేషానికీ ముచ్చట ఒక మచ్చుతునక!

మారువేషాలకు మగవాళ్ళే ముందుంటారు!

చరిత్ర తిరగెయ్యండి. మీకే తెలుస్తుంది. మారువేషాలకే కాదు. మాయమాటలు చెప్పడంలో కూడా మేమే సిద్ధమేనని– మగమహారాజులే ముందుకు దూసుకువస్తారు!

అవసరం లేకపోయినా–

ఆశువుగా అబద్ధం చెప్పడం వాళ్ళకి వెన్నతో పెట్టిన విద్య. ఇంటికి బంధువులొస్తారు. ఆ విషయం శ్రీవారికి చెప్పాలని ఆఫీసుకి ఫోన్ చేస్తే – ఫ్రండుతో కాఫీకి వెళ్ళేడని మరో మగమారాజు అన్సరిస్తాడు!

రాగానే యింటికి ఫోన్ చేయమని చెబుతాం!

శ్రీవారి ఫోన్ కోసం గంటలు తరబడి ఎదురు చూస్తుంటాం. ఎంతకీ ఫోన్ రాదు. విషయం తెలిసిందో లేదోనని మళ్ళీ ఆఫీసుకి ఫోన్‌చేస్తాం!

ఇప్పుడు మరో మగమారాజు ఫోన్ అందుకుంటాడు. జస్టిప్పుడే అర్జంటు ఫైలు కోసం పక్క సెక్షన్‌కి వెళ్ళేడని ఎంతో వినయంగా చెబుతాడు. రాగానే యింటికి ఫోన్ చేయమని అతన్తో కూడా చెబుతాం!

శ్రీవారి ఫోన్‌కోసం మళ్ళీ వెయిటింగు. ఎంతకీ ఫోన్‌రాదు. మళ్ళా ఆఫీసుకి ఫోన్ చేస్తాం. మన అదృష్టం బావుండి – ఎవరో అమ్మాయి ఫోనందుకుంటుంది. శ్రీవారి కోసం వాకబు చేస్తాం. ఆవిడ ఆశ్చర్యపోతుంది. ఆశ్చర్యంగానే –

ఇవాళ మమ్మల్ని హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలని సెలవు పెట్టేరు గదా అని చెబుతుంది!

అప్పుడు మీరేమంటారు?



రుక్మిణి

నేను వేడ మెట్లెక్కి గదిలోకి అడుగుపెట్టేసరికి అధ్వాన్నంగారు వెరైటీగా మండిపడుతున్నారు. అంతకన్నా వెరైటీగా పళ్ళు నూరుతున్నారు. నన్ను చూడగానే కూర్చోమని సైగచేసి "అబ్బాయ్... నువు చరిత్ర విద్యార్థివా.. పోనీ నీకు 'మన' చరిత్ర పట్ల ఏమైనా అవగాహన వుందా?" అని ప్రశ్నించారు. నేను దిమ్మెరపోయి తల అడ్డదిడ్డంగా వూపాను.

"సరే.. ఆనాడు నిజాం సర్కారుతో.. రజాకార్లతో పోరాటాలు చేసి ప్రాణాలు బలిదానం చేసింది ఎవరో చెప్పుచూద్దాం" అని అడిగారు. నేను టక్కున 'కమ్యూనిస్టులు' అనేశాను. ఆయన మళ్ళీ వెరైటీగా మండిపడ్డారు.

"అయ్యో మూర్ఖుడా... (అని లపలప తలబాదుకున్నాడు) వాళ్ళు రజాకార్లతో కుమ్మక్కయ్యారు యూనియన్ సైన్యాలు రాంగానే నిజాంగారిచ్చిన మరఫిరంగులందుకుని యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు..."

"సర్సరె... ఇంతకూ నిజాం వ్యతిరేకంగా పోరాటం చేసింది ఎవరని మీ అభిప్రాయం" అని అడిగాను.

"మేము... మా భారతీయ జనతా పార్టీ (పిడిగుద్దులతో రొమ్ముమీద బాదుకున్నాడు) మేం ఈ తెలంగాణా విమోచన కోసం ప్రాణాలర్పించాం... బలిదానాలు చేశాం. కమ్యూనిస్టులు మాత్రం వాళ్ళతో కుమ్మక్కయ్యారు..."

ఆయన వితండవాదానికి నా ఒళ్ళంతా భగభగ మండిపోయింది – "సర్సరె సార్.. అసలపుడు మీ పార్టీ పుట్టుకే లేదాయె... మరింక పోరాటం... కుమ్మక్కులూ అంటారేంటి?" అన్నాను. ఆయనగారు నావంక అతి క్రూరంగా చూశాడు. "అదే... అదే.. బుద్ధిహీనులకు బుర్ర తక్కువ... మాది అపుడు ఆరెస్సెస్.. రహస్య సంస్థ ద్వారా పోరాటాలు చేశాం... మీరు కుమ్మక్కయ్యారు... చూడు మొదట తెలంగాణా విమోచన దినం రోజు మేం జాతీయ జెండా ఎగురవేయడానికి వీల్లేకుండా మా మీద లాఠీల వర్షం కురిపించారు... తలలు బద్దలు కొట్టారు... కుమ్మక్కయ్యారు."

"ఎవరు సార్" నేను అయోమయంగా అడిగాను. "పోలీసులు.. పాలకవర్గాలతో చివరికి కమ్యూనిస్టులతో కుమ్మక్కయ్యి... మా వీపులు పగులగొట్టారు – అందుకే జాతీయ విమోచన దినోత్సవాన్ని దేశమంతటా చేపడతాం – ఎవరు ఎవరితో కుమ్మక్కయినా మాకేం భయం లేదు..."

"ఇపుడు జాతికి వచ్చిన ప్రమాదం ఏంటీ... అదిగాక నిన్నటి దాకా మీరే 'భారత్ వెలిగిపోతోంది.. ఎగిరిపోతోందీ' అని వూదరేశారు. మరిపుడు జాతికి ఎవరి నుండి విమోచన.. దాని నుండి విమోచన.."

ఆయనగారు మొహమంతా ముడుచుకుని నల్లగా చేసుకున్నారు. "సర్సరె... మా చింతన్ బైఠక్ యాడనన్నా చర్చించుకుంటాంకానీ... తెలంగాణా పోరాటంలో మా వాళ్ళు రెండు వేలమంది అమరులయ్యారు...." నేను బార్లా నోరు తెరవగానే ఆయన అటుఇటు చూసి నా చెవిదగ్గర మూతి ఆనించి అతి రహస్యంగా "కొమరయ్య... అయిలమ్మ వీళ్ళందరూ కూడా మా రహస్య సంస్థలో పని చేసిన బాపతే..."

నేను కోపం పట్టలేక స్టూలు మీద నుండి దిగ్గున లేచి నుంచున్నాను. "అసలు మీకిలాంటి వికృతమైన ఆలోచనలు ఎందుకొస్తాయో తెలవదు.. చరిత్రలో తలదూర్చిన నిప్పుకోడి బాపతు మీరు – వక్రీకరించడంలో ప్రజలను తప్పుదోవ పట్టించడంలో ఆరితేరిన బాపతు – నాతో ఈ మాట అంటే అన్నారుగానీ బయట ఎక్కడా జనంలో అనకండి..." తీవ్రంగానే అన్నాను. ఆయనగారు బెదురుతూ "ఎందుకో" అని గొణిగాడు.

"చెప్పులతో కొడతారు – అసలు మొన్నటిదాకా మీ ఎన్.డి.ఏ. ప్రభుత్వం పాలించిన రోజుల్లో మీరు ఎవరెవరితో కుమక్కయ్యారో తెలుసా" నేను కాస్త తీవ్రంగానే అనడంతో ఆయనగారు బెదిరి చెమట్లు తుడుచుకొని "ఎవరితో" అని హీనస్వరంతో అన్నాడు.

"అమెరికా సామ్రాజ్యవాదులతో...అహ.. మీరు కుమ్మక్కు కాలేదు, అమ్ముడు పోయారు. వాళ్ళ పాదాలకు వందనాలు చేసి జాతి ప్రయోజనాలను వాళ్ళకు తాకట్టు పెట్టారు" నా మాటలకు ఆయన గారు బెదిరిపోయారు. "ఇంకా" అని గొణిగారు.

"మీ ఇరవై నాలుగు పార్టీల అపవిత్ర కలయిక కూటమి ఒకరికి ఒకరు అమ్ముడుపోయారు. ఒకరితో ఒకరు కుమ్మక్కయ్యారు.... దానికి తగినట్లయ్యా అని ప్రపంచ బ్యాంకుతో కుమ్మక్కయ్యారు. ప్రజల జీవితాలను దుర్భరం చేశారు. అందుకే ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారు.

"దరిద్రుడా... నీకు చరిత్ర తెలవదు.. మూర్ఖుడా..ఏ మాత్రం సామాజిక పరిజ్ఞానం లేదు.. కుహనా లౌకిక వాదివి... నాశనమైపోతావు.... మన దేశమంతా ఒకే జాతి... ఒకే భాష... ఒకే సంస్కృతి... అది కావాలి అల్లుడా..."

ఆయనగారి తిట్ల దండకాన్ని పట్టించుకోకుండా నేను చకచకా మేడమెట్లు దిగి కిందికి వచ్చేశాను. ❖

డా॥ ఎం.శ్రీనివాసరావు, ఎం.డి.

హెచ్.ఐ.వి. పాజిటివ్ అయితే...

ఆందోళన చెందకండి! ఆత్మస్థైర్యం కోల్పోకండి!!



ఎలీసా, ట్రైడాట్ వంటి హెచ్.ఐ.వి. ప్రాథమిక పరీక్షలు పాజిటివ్ అయినంత మాత్రాన ఆ వ్యక్తిలో హెచ్.ఐ.వి. వుందని కచ్చితంగా చెప్పలేము. వెస్టర్న్ బ్లాట్ లేదా పి.సి.ఆర్. పరీక్షలో నిర్ధారణ అవ్వాల్సి వుంటుంది. ఈ పరీక్షలో కూడా హెచ్.ఐ.వి. వుందని తేలితే ఆ వ్యక్తి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చును. హెచ్.ఐ.వి సోకిందన్నంత మాత్రాన తీవ్ర భయాందోళనకు గురై, మానసికంగా కృంగిపోవాల్సిన అవసరం లేదు. కొద్దికాలంలో ఎయిడ్స్‌కు మందు కనుక్కోగలరేమోగాని, ఇలా భయపడి కొని తెచ్చుకునే మానసిక రుగ్మతలకు మందే లేదన్న విషయం మర్చిపోకూడదు. వ్యాధి సంగతటుంచి, ఈ మానసిక రుగ్మతలు మనిషిని మరణానికి మరింత చేరువ చేసే అవకాశాలు కూడా వున్నాయి. కావున వ్యక్తులు 'హెచ్.ఐ.వి. మీ రక్తంలో ఉంది' అన్నంత మాత్రాన మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలి. బలవర్ధకమైన ఆహారం, పరిశుభ్రమైన పరిసర వాతావరణం, ఏవైనా చిన్న చిన్న వ్యాధులు సోకితే వెంటనే చికిత్స చేయించుకోవటం, ముందు జాగ్రత్తగా ఎజిడోథైమిడిన్ వంటి తాత్కాలికంగా వైరస్‌ను క్రియారహితం చేసే మందులు వాడడం మొదలైన వాటి ద్వారా వ్యక్తులు చాలాకాలం ఆరోగ్యంగానే జీవించవచ్చు.

సమాజపరంగా, హెచ్.ఐ.వి. సోకినవారు, తమ ద్వారా యితరులకు ఆ వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కనీస బాధ్యత వుందని గుర్తించాలి. తనలో చేరిన హెచ్.ఐ.వి. తనతో అంతం కావాలి. తన కారణంగా మరొకరు ఆ వైరస్‌కు బలికాకూడదు. హెచ్.ఐ.వి. సోకిన వారు రక్తదానం చేయకూడదు. మూత్రపిండాలు, కార్నియా వంటి అవయవాలు కూడా దానం చేయకూడదు. వారు వాడే టూత్‌బ్రష్‌లు, రేజర్లు యితరులకు యివ్వకూడదు. సెక్స్ సంబంధాలకు అతి దూరంగా వుండాలి. చికిత్స చేయించుకునేటప్పుడు వారే సిరంజ్‌లు, సూదులు మొదలైన వాటి ద్వారా ఇతరులకు సోకకుండా జాగ్రత్త వహించాలి. స్త్రీలయితే గర్భం ధరించకూడదు. ఋతుస్రావం సమయంలో ఆ రక్తం ఇతరులకు అంటకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలన్నీ ప్రతి హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తి తన బాధ్యతగా భావించి సమాజాభ్యుదయాన్ని ఆశించాలి. అప్పుడే వారిలోని మానవత మన్ననలను అందుకుంటుంది.



ఇక సమాజం కూడా హెచ్.ఐ.వి. సోకిన వాళ్ళను వెలి వేసినట్లు చూడడం మానవత్వం అనిపించుకోదు. హెచ్.ఐ.వి. 1. పలువురితో లైంగిక సంబంధం కలిగి వుండడం, 2. సుఖవ్యాధులు కలిగి వుండడం, 3. కలుషిత రక్తం ఉత్పత్తుల ద్వారా, 4. కలుషిత ఇంజక్షన్ పరికరాలను ఉపయోగించడం వల్ల, 5. గర్భస్థ శిశువుకు హెచ్.ఐ.వి. సోకిన గర్భిణి తల్లిద్వారా – అనే – ఈ ఐదు మార్గాల ద్వారా తప్ప ఇతరత్రా వ్యాప్తి చెందదు. కనుక హెచ్.ఐ.వి. సోకిన వారిని లేదా ఎయిడ్స్ రోగులను ఎట్టి పరిస్థితులలోను దూరం చేయకూడదు. సమాజంలో అందరిలానే వారికి సమానమైన ప్రాముఖ్యత, గౌరవం ఇవ్వాలి. వారు చేస్తున్న పనులలో, వారుంటున్న ఇళ్ళలో వారిని కొనసాగనివ్వాలి. అలా కాకుండా అనాగరికంగా ప్రవర్తిస్తూ వారిని వెలివేయడానికి ప్రయత్నిస్తే అట్టి వారు చట్టపరంగా శిక్షార్హులు అవుతారు. అదృష్టవశాత్తు ఈ వ్యాధి యితర క్షయ, కుష్టు, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధుల లాగా గాలి, ఈగలు, దోమలు, ఆహారం, కలిసిమెలిసివుండటం వంటి వాటి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశాలు అతి తక్కువ. ఆ అతి తక్కువ అరుదైన అవకాశాల విషయంలో అప్రమత్తంగా వుంటూ జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధివ్యాప్తిని పూర్తిగా నిరోధించవచ్చు. కనుక హెచ్.ఐ.వి. గల వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ జీవిత కాలాన్ని పొడిగించడానికి

పిల్లల విషయంలో

హెచ్.ఐ.వి. పిల్లల్లో శారీరకంగా, మానసికంగా ఎదుగుదలను దెబ్బతీస్తున్నది. ఈ నేపథ్యంలో అమెరికన్ సైకియాట్రిక్ అసోసియేషన్ హెచ్.ఐ.వి. సోకిన పిల్లల విషయంలోకొన్ని సూచనలు చేసింది.

1. పిల్లల్ని మామూలుగానే స్కూల్‌కు పంపవచ్చు. చదువు మాన్పించ నక్కరలేదు. అంతేకాదు వారు అందరు పిల్లలతో కలిసి ఆడుకోవచ్చు. కూర్చోవచ్చు. కలిసి భోజనం చేయవచ్చు. ప్రత్యేక స్కూల్స్ అవసరం లేదు.
2. పిడియాట్రిక్ ఫిజీషియన్‌చే పిల్లల ఆరోగ్యాన్ని పరీక్ష చేయిస్తూ వుండాలి.
3. హెచ్.ఐ.వి. పాజిటివ్ అన్న విషయాన్ని స్కూల్లో అందరికీ తెలుపవలసిన అవసరంలేదు. ముఖ్యమైన ఉపాధ్యాయులకు తెలిపితే చాలని సూచిస్తుంది.
4. వీరికి ఆటలలో గాయాలు, దెబ్బలు తగలకుండా జాగ్రత్త పడాలి. ఏ కారణం చేతనైనా దెబ్బలు తగిలితే హెచ్.ఐ.వి. పాజిటివ్ పిల్లలు రక్తం, లాలాజలం వంటి శరీర ద్రవాలు ఇతరులకు అంటకుండా జాగ్రత్తపడేలా చూడాలి.
5. వ్యాధిని గూర్చి, వ్యాపించే విధానాలను గురించి పిల్లలకు తెలియపర్చడం శ్రమతో కూడినదే. అయినా శ్రద్ధ తీసుకుని ముందు జాగ్రత్తలు, బాధ్యతలు తెలియచెప్పాలి.
6. ఎయిడ్స్ వ్యాధితో తల్లిదండ్రులు మరణించడం వల్ల కొంతమంది హెచ్.ఐ.వి. కలిగిన పిల్లలు అనాధలు అవుతున్నారు. ఆ అనాధల పట్ల సమాజం ఆదరణ, ప్రేమ, అనురాగం చూపి ఆదరించాలి. వారికి తగిన సంరక్షణ లభించేటట్లు చర్యలు చేపట్టాలి.
7. పిల్లలలో రోగ నిరోధక శక్తి విచ్ఛిన్నం కాకముందు అంటే లక్షణాలేమీ లేనప్పుడు బి.సి.జి. వ్యాక్సిన్ యివ్వవచ్చును. అప్పటికే వ్యాధి లక్షణాలు బయటపడితే బి.సి.జి. ఇవ్వకూడదు. ఇంకా డి.టి.పి. ఓరల్ పోలియో వ్యాక్సిన్, మీజిల్స్ వ్యాక్సిన్‌లు కూడా ఇవ్వవచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.
8. హెచ్.ఐ.వి. సోకిన తల్లుల చనుబాల ద్వారా వారి బిడ్డలకు హెచ్.ఐ.వి. సంక్రమించే అవకాశం ఉంది. అయితే తల్లిపాలను వదలి, బిడ్డలకు పోతపాలు పట్టడం వల్ల వాటిద్వారా మన దేశంలో అనేక ప్రాణాంతక అంటువ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కనుక తల్లిపాలు బిడ్డను అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. అందువల్లనే తృతీయ ప్రపంచ దేశాలలో ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా తల్లిపాల వల్లే ప్రయోజనాలు ఎక్కువని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలుపుతున్నది.

ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. హెచ్.ఐ.వి. సోకిన వారు ఆరోగ్య పటిష్టతకు వ్యాయామం చేయాలి. తగినంత నిద్రపోవాలి. మద్యం తీసుకోవడం మానుకోవాలి. మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకూడదు. ధూమపానం పూర్తిగా మానివేయాలి. హెచ్.ఐ.వి. శరీరంలో వుందని నిర్ధారించబడిన వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా వైద్యుని సంప్రదించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ వుండాలి. మూడు నెలల లోపలే ఏ చిన్న అనారోగ్య లక్షణం అగుపడినా అశ్రద్ధ చేయక వెంటనే వైద్యుని దగ్గరకు వెళ్ళాలి. హెచ్.ఐ.వి.లో మూడు రకాలను కనుగొన్నారు. ఒక్క హెచ్.ఐ.వి.-1లోనే 114 స్ట్రేన్ గుర్తించడం జరిగింది. ఎలాగూ హెచ్.ఐ.వి. శరీరంలో ఉండనే ఉందిగదా అని, వ్యాప్తి చెందే విధానాలను మరచి ప్రవర్తిస్తే మళ్ళీ మరొకరి ద్వారా మరో హెచ్.ఐ.వి. స్ట్రేన్ శరీరంలో ప్రవేశించి లక్షణాలు త్వరగా ప్రారంభమయ్యే అవకాశం వుంది. ఒక్కోరకం హెచ్.ఐ.వి. ఒక్కోరకపు కణాలను ఒక్కోరకంగా ధ్వంసం చేసి రోగ నిరోధక శక్తిని హరించే అవకాశం ఉంది. అందువల్లనే హెచ్.ఐ.వి. సోకిన వారు మళ్ళీ మళ్ళీ ఇతరుల నుండి హెచ్.ఐ.వి.ని తెచ్చుకోకూడదు.

ఆల్కహాలు సెక్స్‌ను ప్రేరేపిస్తుంది. ఇమ్యూన్ సిస్టమ్‌ను నశింప చేస్తుంది. సమస్యల్ని లేపుతుంది. శరీరంలో వ్యాధికి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. పోషకాహారం, గేమ్స్, స్పోర్ట్స్, వ్యాయామం రోగ నిరోధక వ్యవస్థను బలవరుస్తాయని పరిశోధనల్లో వెల్లడయింది. కనుక హెచ్.ఐ.వి. సోకినంత మాత్రాన గిల్టీగా ఫీలవ్వవలసిన అవసరంలేదు. తనను తాను నిందించుకోవడం వల్ల ప్రయోజనం లేదు. శేష జీవితాన్ని హాయిగా గడపడం మంచిది. మానసిక వ్యధలు కూడా రోగ నిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని చూపుతాయి. తామేదో చేయరాని పాపం చేసినట్లు, కృంగిపోవడం భవిష్యత్ ఆరోగ్యానికి మంచిది కాదు. ఎయిడ్స్‌పై సరైన అవగాహన ఏర్పరచుకోకుండా, తెలిసీ తెలియని పరిజ్ఞానంతో స్ట్రేన్, స్ట్రెస్‌లకు గురికావడం ఏ మాత్రం ఆరోగ్యకరం కాదు. హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తులకు భవిష్యత్ జీవిత పథకం అవసరం అవుతుంది. తన పిల్లల గురించి ముందే ప్లాన్ చేయాలి. వారికొక దారి చూపించాలి. తాను ఎయిడ్స్ ద్వారా వచ్చే మరణానికి మానసికంగా సిద్ధపడాలి. పిల్లల్ని అనాధలుగా వదలివేయడం సమాజానికి, పిల్లల భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిదికాదు. కుటుంబ సభ్యులతోను, మిత్రులతోను కలిసి వుండవచ్చు. అందువలనవారికి హెచ్.ఐ.వి. సోకదు. ఆరాధ్యదైవాలను నమ్ముకోవడం తప్పులేదు. దీనివలన మానసికంగా కొంత ధైర్యం చేకూరుతుంది. వ్యాధుల కారణంగా శారీరక బాధలు, చేస్తున్న ఉద్యోగం పోతుందేమోనని, తనలో హెచ్.ఐ.వి. ఉందని ఇతరులకు తెలుస్తుందేమోనని,



పిల్లలు ఏమైపోతారోనని, ముంచుకొస్తున్న మరణం గురించి కాని, డిప్రెషన్‌కుగాని, భయాందోళనలకు గాని గురికావడం వల్ల నష్టాలే కాని లాభాలు వుండవు. వీటన్నిటినీ తట్టుకొనేందుకు వ్యక్తులు కౌన్సిలింగ్ తీసుకోవాలి. ఇందులో వ్యక్తిగత, కుటుంబ, సామాజిక బాధ్యతల గురించి అనేక సలహాలను యివ్వడం జరుగుతుంది. మానసిక ఆందోళనలను తగ్గించడం జరుగుతుంది.

హెచ్.ఐ.వి. సోకిన వారి పట్ల సానుభూతి చూపడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించాలి. రోగులకు శ్రద్ధ, సహాయం, రక్షణ అవసరం అవుతాయి. మన సహాయంతో వారు తమ జీవితాన్ని మెరుగుపరచుకోగలుగుతారు. హెచ్.ఐ.వి. విస్తరణను నివారించగలుగుతారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఇది మన అందరి బాధ్యత అన్న విషయాన్ని మర్చిపోకూడదు.

(హెల్త్‌హెల్ప్ సౌజన్యంతో)

ఆసక్తికరమైన కథా కథనాలు

వి.వి.ఆర్. అనే కలం పేరుతో స్థిరపడిన వడ్డాది వెంకట రమణారావుగారి వృత్తివేరు, ప్రవృత్తి వేరు. ఇతరత్రా వారు బహువ్యాపకులైనా సాహిత్యాన్ని అభిమాన విషయంగా తీసుకొని కవితలల్లడం, కథలు రాయడం, నాటకాలు రాయడమే కాకుండా వేయించడం లాంటి పనులు కూడా చేశారంటే చాలా ఆశ్చర్యమనిపిస్తుంది. ఇవన్నీ వారి బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం.

ముఖ్యంగా కథలు రాయడంలో వారి అవగాహన, ఆయా సమస్యల పట్ల వారి నిశిత పరిశీలన మనకు కథల్లో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తాయి. దారిద్ర్యాన్ని వర్ణించడంలో వారి కథలు మన మనసును మెలిపెట్టేస్తాయి. దారిద్ర్యం ఎంత భయంకరంగా వుంటుందో, వీరు రాసిన వివిధ కథలలో దాని విశ్వరూపాన్ని చూస్తే మనలాంటి భద్రజీవులం భయపడక తప్పదు. దారిద్ర్యంలో కన్నబిడ్డలను కూడా సరిగా చూసుకోలేని పరిస్థితిని "అంతర్వాహిని" కథ, దారిద్ర్యం మనిషిని అప్రయోజకుడిగా మార్చివేస్తుందని 'ఉప్పెన' కథ తెలియజేస్తాయి. చిరుద్యోగుల చాలీచాలని జీవితాలను 'పాలపుంత' ప్రతిబింబింప చేస్తుంది. తండ్రిమీద ప్రేమ వున్నా తన అవసరాలకు ప్రాధాన్యతనిచ్చి, తండ్రి మరణానికి కారణమైన కొడుకు వేదనను చిత్రీకరించిన "కోరిక" కథలో తండ్రి, కొడుకుల నిస్సహాయత మన హృదయాన్ని కదలిస్తుంది. చివరకు దుర్భర దారిద్ర్యంలో కూడా మానవత్వం ఇంకా మిగిలే వుంటుందని తెలిపే కథ "వర్గం".

వివిధ సందర్భాలలో వివిధ వ్యక్తులు ఎలా ప్రవర్తిస్తారో తెలపడంలో రచయిత ఒక మానసిక శాస్త్రవేత్తను మరిపిస్తాడు. ఒక వ్యాపారస్తుడి ఆలోచనా విధానాన్ని, వాడి మనస్తత్వాన్ని విశ్లేషించే కథ "పద్మావతీ విలాస్" కాగా, బస్సు ప్రయాణం ద్వారా ఒక మధ్యతరగతి మనిషి మనస్తత్వాన్ని విశ్లేషించే ప్రయత్నం "అంతరాంతరాలు"లో కనబడుతుంది. తనకేం కావాలో తానే తెలుసుకోలేకపోయిన ఒక సందిగ్ధ మనస్కుడి కథ "వెలుగు" కాగా, ఇదిగో తోకా అంటే అదిగో పులి అనే నానుడిని నిజం చేసిన కథ "కాలనీలో పులి". లేనిపోని ఆశలతో జీవితం నాశనం చేసుకోకూడదని ఉద్బోధించే కథ "రహదారి బంగళా'. పిచ్చి నమ్మకాలు – భ్రమలు మనిషిని ఎంత అల్లకల్లోలం చేస్తామో 'వేదవాక్కు' తెలియజేస్తుంది. పంజరం లాంటి స్త్రీ బ్రతుకును ఒకవైపు చిత్రీకరిస్తూనే, వయసు ఆకర్షణలో మనోచాంచల్యాన్ని అధిగమించకపోతే పతనమైపోతారని సున్నితంగా హెచ్చరించే కథ "పంజరం".

యువతీయువకుల మధ్య ఏర్పడే ప్రేమను, దాని సంఘర్షణను కొన్ని కథల్లో రచయిత ఆసక్తికరంగా చిత్రీకరించారు. ప్రేమ తాలూకు మధుర భావాలను, అది మిగిల్చిన విషాదమయ జీవితాన్ని వివిధ కథల్లో చూడవచ్చు. మధుర జ్ఞాపకంగా మిగిలిపోయిన అందమైన విఫల ప్రేమ "కాత్యాయనీ కథ" కాగా, తాగుబోతుగా మారిన ఒక భగ్న ప్రేమికుడు "తిరిగిరాని వసంతం"లో కనబడతారు. ఈ రెండు కథలలోని నాయికలు అకారణంగా నాయకుడిని తిరస్కరించి తమ జీవితాన్ని విషాదమయం చేసుకోవడం ఆశ్చర్యకరం. మరో ప్రేమ కథ "కిన్నెరసాని"లో దర్శనమివ్వగా, ఒక బీదవాడి ప్రేమకు "వెండి కడియాలు" సాక్ష్యంగా నిలవగా, నమ్మించి పారిపోయిన ప్రేమికుడ్ని "ఔట్‌హౌస్"లో చూడవచ్చు. పదుచువాళ్ళు ముఖ్యంగా కాబోయే దంపతుల చిలిపి చేష్టలను "జారిపోని క్షణం" వివరిస్తుంది. పెళ్ళి చూపుల పేరిట జరిగే అవమానాలను దిగమింగిన చైతన్య, పెళ్ళికొడుకుకు ఇచ్చిన షాక్‌ట్రీట్‌మెంట్ "కొంగుచాటు శోభనం". రచయిత "కాలనీలో పులి", "మార్నింగ్ వాక్" కథల్లో హాస్యాన్ని "దున్నపోతు" కథలో వ్యంగ్యాన్ని పోషించిన తీరు ప్రశంసనీయం. కొత్తగా కట్టుకున్న ఇంటిముందు దున్నపోతు తిష్టవేస్తే దాన్ని తరమడానికి విశ్వప్రయత్నం చేసి చివరకు తామే వేరే మార్గం చూసుకుంటారు. మున్సిపాలిటీ, పోలీసు స్టేషన్లు ఎక్కడకు వెళ్ళినా సామాన్యుడికి న్యాయం జరిగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన ఈ కథలో రచయిత వ్యంగ్యాన్ని వాడుకున్న తీరు ఆకట్టుకుంటుంది.

రచయిత ఏ ఇతివృత్తాన్ని ఎంచుకున్నా దానికి సరియైన న్యాయం చేకూర్చడానికే ప్రయత్నించారు. అయినా ప్రేమ కథల విషయంలో మరికాస్త శ్రద్ధ తీసుకుంటే అవి సహజత్వానికి దగ్గరయ్యేవి. హాస్యం, అపహాస్యం కాకూడదని 'మార్నింగ్ వాక్' తెలియజేస్తుంది. ఇలాంటి చిన్న చిన్న లోపాలను పట్టించుకోని విధంగా ఇందులోని కథలన్నీ ఆసక్తికరంగా చదివింపజేస్తాయి. అదే ఈ సంకలనం ప్రత్యేకత.

– కె.పి.అశోక్ కుమార్

రహదారి బంగళా (కథానికా సంకలనం)

రచన : వి.వి.ఆర్.; వెల : రు.60/–

పేజీలు : 189; ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో లభిస్తాయి

స్వీకారం

వేయిమార్లు విఫలమైనా

సకలనం:పగడపాల కట్టా తిరుమల; వెల:రు. 25/–;

ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు

ప్రజాస్వామ్యం – అభివృద్ధి బి.సి.కులాల దృక్పథం

రచన : డా।। ఇ.వెంకటేశు; వెల:రు. 50/–;

పబ్లిషర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ : విశాలసాహితి అకాడమి, 2-2-186/53/5, రామకృష్ణ నగర్, బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్–13



సర్వలోక హితం – బుద్ధిని ధర్మం

రచన : డి.నటరాజ్; వెల:రు. 30/–;

ప్రతులకు : తక్షశిల ప్రచురణలు, డోర్ నెం.11-450/సి, 1, ఎన్.సి.సి.రోడ్, మంగళగిరి–522 503

మైమరపించే మైసూర్ అందాలు

అందమైన భవంతులు, విశాలమైన రోడ్లు, కొబ్బరిచెట్లు, అందమైన రాజ ప్రాసాదాలు, గలగల పారే కావేరీ హొయలు, ఆశ్చర్యాన్ని గొలిపే పురాతన శిల్పాలయాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే నక్షత్ర హోటళ్లు, మనసును పులకింప చేసే బృందావన ఉద్యానవనం, రాజుల చరిత్రను తెలిపే ఎన్నో కట్టడాలు, పురాతన



విశ్వవిద్యాలయం, రవివర్మ లాంటి ఎందరో ప్రఖ్యాత చిత్రకారులు వేసిన చిత్రాలను దాచిన ఆర్ట్ గ్యాలరీలు ఇంకా ఎన్నో, ఎన్నో తనలో దాచుకున్న పురాతన నగరం మైసూర్. ఈ మైసూరు అందాలు మనసును దోస్తాయి. ఊహల్లో ఓలలా డిస్తాయి. పులకింప జేస్తాయి.

రాకెట్ల వీరన్న





చాముండీ హిల్స్

సముద్ర మట్టానికి 3484 అడుగుల ఎత్తులో ఉన్న చాముండేశ్వరి హిల్స్ చూడచక్కనిది. కొండపై నుంచి మైసూర్ అందాల్ని చూసే చూపరుల ఆనందాన్ని, తృప్తిని వర్ణించనలవి కాదు. మైసూర్ పట్టణాన్ని, పట్టణ పరిసర ప్రాంతాలను ఇక్కడ నుండి చూడవచ్చు. ఇలా చూసినప్పుడు ఒక గొప్ప అనుభూతి కలుగుతుంది. ప్రత్యేకమైన 'బ్యూటీస్పాట్'గా దీనిని చెప్పుకోవచ్చు. మైసూర్ పట్టణం నుండి 13 కిలోమీటర్ల దూరంలో ఈ కొండ ఉంది. మైసూరు నుంచి చక్కని రోడ్డు సౌకర్యంతో పాటు, నిత్యం బస్సు సర్వీసులు ఉన్నాయి. కాలినడకన వెళితే వెయ్యి మెట్లు ఉన్నాయి. అలా నడిచి వెళ్లేటప్పుడు కలిగే ఆనందమే వేరు. లోతైన లోయలు, చుట్టూ కొబ్బరి తోటలు, కనుచూపు మేరలో రాజప్రాసాదాలతో అందమైన భవంతులతో, కనువిందు చేసే కర్ణాటక పాత రాజధాని మైసూరు నగరం కనిపిస్తుంటుంది. నగర నడిబొడ్డున దేదీప్యమానంగా గంభీరంగా ఉన్న 'మహారాజా ప్యాలెస్' కూడా అక్కడికి కనిపిస్తుంది. అలా వెళ్తూ ఉంటే మధ్యలో అయిదు మీటర్ల ఎత్తైన ఏకశిలానంది విగ్రహాన్ని చూడవచ్చు. నిత్యం పర్యాటకులు దీనిని పూలతో ముంచెత్తుతూ క్యూలో నిలబడి ఉంటారు. దేశంలో ఎత్తైన నంది విగ్రహాల్లో ఒకటిగా దీనిని చెప్పవచ్చు. ఇక్కడే అతి ఎత్తైన మహిషాసుర విగ్రహాన్ని చూడవచ్చు. ఎంతో గంభీరంగా, లేచి వస్తుందేమో అన్నట్లుగా ఉంటుంది.

కొండ పైభాగానికి చేరుకోగానే చారిత్రాత్మక దేవాలయం కనిపిస్తుంది. అదే చాముండేశ్వరీ దేవాలయం. ఈ పేరుమీదనే ఈ కొండను పిలుస్తారు. క్రీ.పూ. 12వ శతాబ్దంలో మహబలేశ్వర ఈ దేవాలయాన్ని నిర్మించారు. దసరా పండుగ సమయంలో తెప్పోత్సవం ఇక్కడ బాగా జరుగుతుంది. ఉదయం తొమ్మిది నుండి 12 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ దేవాలయ దర్శనం ఉంటుంది. పర్యాటకులకు విడిది కోసం సౌకర్యవంతమైన హోటళ్లు కూడా ఇక్కడ ఉన్నాయి.

లలితమహల్ :

చాముండీ హిల్స్ అడుగు భాగంలో పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో ఈ లలితమహల్ ఉంటుంది. దీని అందాలను చూడాలే కానీ చెప్పలేము. మహారాజులు విడిది భవనంగా దీనిని అప్పట్లో వాడేవారు. రాయల్ గెస్టుల కోసం దీనిని ఏర్పాటు చేశారు. పాలరాతి కలర్‌లో అక్కడక్కడా బంగారు వన్నెతో ఈ భవంతి డిజైన్ చేయబడి ఉంటుంది. ఈ భవనంపైనున్న డోమ్ ఎంతో ఆకర్షణగా ఉంటుంది. దీనిని 'లండన్'కు చెందిన సెయింట్ పాల్స్ కెథడ్రియల్ రూపొందించారు. బ్రిటిష్ రాజభవనాలకు వాడే ఆర్నమెంట్‌లను దీనికి వాడారు. బ్రిటిష్ రాజుల విలాస భవనాలను తలదన్నే రీతిలో ఈ భవంతి ఉంటుంది. దీనిలోని ప్రధాన హాల్, స్పెషల్ రూములు చూపరులను అడుగు ముందుకు వేయనీయవు. సంస్థానం భారత యూనియన్‌లో కలిసిపోయిన తర్వాత దీనిని ఐదు నక్షత్రాల హోటల్‌గా వాడుతున్నారు. ఎన్నో చిత్రాలకు ఇక్కడ రూపకల్పన జరిగింది. జరుగుతూ ఉన్నాయి. కన్నడ, తమిళ, మళయాళ, హిందీ, ఒరియా తదితర భాషల చిత్రాలు ఎన్నో ఇక్కడ నిర్మించారు. ముఖ్యంగా మంత్రుల, రాజుల భవనంగా సినిమాలలో దీనిని చూపిస్తూ ఉంటారు. ✤



'మా ఇంటికి రండి' నాటికలో ఓ దృశ్యం

సామాజిక రుగ్మతలకు అద్దం పట్టిన నాటికలు

విస్సా శేషగిరిరావు

విజయవాడలోని యిమ్మడి లింగయ్య సరోజిని మెమోరియల్ కల్చరల్ అసోసియేషన్ ఈ నెల 9, 10 తేదీల్లో స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో ద్వితీయ రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటికల పోటీలను నిర్వహించింది. అసోసియేషన్ అధ్యక్షుడు యిమ్మడి రవికుమార్, కార్యదర్శి విన్నకోట గంగాశివకుమార్ ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు. ఇందులో ప్రదర్శించిన ఆరు నాటికలూ ప్రస్తుత సమాజంలోని పలు సమకాలీన అంశాలను స్పృశించాయి. నిత్యం మద్యాన్ని సేవిస్తూ, మత్తులో మునిగిపోయి మృగంగా మారిపోయిన మనిషి తన జీవితంలో ఏమి కోల్పోతున్నాడో కళాచైతన్య విజయవాడ వారి 'మద్యంలో మానవుడు' నాటిక వివరించింది. కడుపులే నిండని ఈ రోజుల్లో మద్యానికి బానిసైన మనిషి పతనావస్థకు దిగజారడం, తన సంసారాన్ని నాశనం చేసుకోవడం వంటి అంశాలను నాటికలోని పాత్రలు వివరించాయి. దీనికి దర్శకత్వం ఆర్లరెడ్డి. రచన ఆర్.సిహెచ్.రాజు. మహిళల మనస్తత్వాలను వివరిస్తూ ఆ సమస్యలకు పరిష్కారం ఆత్మహత్యలు కాదనే అంశంతో రూపొందించిన గీతాకళామందిర్ భారతి అసోసియేషన్ తణుకు వారి 'చావకూడదు' నాటిక ఆకట్టుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం ఆచార్య ఆత్రేయ రచించిన ఈ నాటిక నేటికీ ప్రేక్షకాదరణ పొందుతూనే ఉంది. ఇందులో కళాకారులందరూ మహిళలే కావడం విశేషం. దీనికి పడాల సత్యనారాయణరెడ్డి దర్శకత్వం వహించారు. హైటెక్ యుగంలో కూడా సమాజంలోని కొంతమంది ప్రజలు ఇంకా మూఢనమ్మకాలతో తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. అలాగే నేడు సెల్‌ఫోన్ వలన వస్తున్న ఇబ్బందులను, కుటుంబ సభ్యుల మధ్య దూరమవుతున్న సంబంధాలను ఆర్ట్స్ కో (ఏపిఎస్ఆర్టీసి) విజయవాడ వారి 'కర్ణ పిశాచి' నాటిక వివరించింది. దీనికి రచన పల్లేటి లక్ష్మీకులశేఖర్, దర్శకత్వం డి.ఎన్.మల్లేశ్వరరావు. ఆడది ఏడడుగుల పరిధిలో ఉన్నంత వరకే అబలగా, అనురాగమూర్తిగా కనిపిస్తుంది. కాని ఎనిమిదో అడుగు వేస్తే...అది నిస్సందేహంగా పురుషాధిక్య దౌర్జన్యంపై భరించలేని తిరుగుబాటవుతుందని ఈపు అప్పలస్వామి స్మారక

కన్నీటి కలం

నా కలం
కన్నీరు కారుస్తున్నది
కన్నీరు మున్నీరయి
రుధిర ప్రవాహమవుతున్నది
నా కలం
కన్నీరు కారుస్తున్నది
ఏది దగా...!
ఏది మోసం...!!
గ్రహించలేని
సామాన్యుడి డీలాపడ్డ ముఖం చూచి
నా కలం
కన్నీరు కారుస్తున్నది.
శ్రమ శక్తికి
సరితూగని
ఫలితం చూచి
శవమయిపోతున్న రైతు బ్రతుకు చూచి
నాకలం
కన్నీరు కారుస్తున్నది
అత్తింటి అరళ్ళు పడలేక
అడిగిన కట్నం యిచ్చుకోలేక
కన్నవారిని కష్టపెట్టలేక
ఆడపడుచులైనందుకు
తమ్ము తాము
శిక్షించుకుంటున్న ఆడ కూతుళ్ళను చూచి
నా కలం
కన్నీరు కారుస్తున్నది
రక్షించవలసిన వారే
భక్షించే రాక్షసులయినప్పుడు
భద్రతలేని బ్రతుకులతో
బలిపశువులయిపోతున్న అమాయక ప్రజల్ని
చూసి
నా కలం
కన్నీరు కారుస్తున్నది
కన్నీరు మున్నీరయి
రుధిర ప్రవాహమవుతున్నది

- డా॥ కె.ఎల్.వి.ప్రసాద్



'మద్యంలో మానవుడు' నాటికలో ఓ దృశ్యం

ట్రస్ట్ విజయనగరం వారి 'ఎనిమిదో అడుగు' నాటిక తెలియజెప్పింది. 'స్త్రీ వ్యక్తిత్వాన్ని గౌరవించండి' అనే సందేశంతో కూడిన ఈ నాటిక చైతన్యవంతంగా సాగి ప్రేక్షకులను ఆలోచింపజేసింది. దీనికి రచన దర్శకత్వం కె.కె.ఎల్.స్వామి అందించారు. ఇటీవల వివిధ ఛానల్స్‌లో వస్తున్న సీరియల్స్ మహిళలను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. అటువంటి సీరియల్స్ పిచ్చి ఉన్న భార్య, అసలు టీవీ అంటేనే చిరాకు పడే భర్త, ఇద్దరి మధ్య టీవీ పెట్టే ఇబ్బందులను విజయవాడ సుమధుర కళానికేతన్ వారి 'మా ఇంటికి రండి' నాటిక హాస్యాన్ని మిళితం చేసి అందించింది. దీనికి దర్శకత్వం బేతా రామసూర్యప్రకాష్. రచన అబ్దుల్ ఖుద్దూస్. దేశం బయట నుండి ఇబ్బందులు కలిగించే శత్రువుల కన్నా, దేశంలోని అంతర్గత శత్రువులే అత్యంత ప్రమాదకరమని వారిని తుదముట్టించేందుకు యువతరమే కంకణం కట్టుకోవాలని కొండవీటి కళాస్రవంతి లింగారాయపాలెం వారి 'వందేమాతరం' నాటిక చాటి చెప్పింది. ఈ నాటికకు దర్శకత్వం జరుగుల రామారావు, రచన మండెపూడి పూర్ణ అందించారు. తొలి రోజు నాటిక పోటీలను ప్రారంభించిన కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్ నాటక రంగ ఔన్నత్యాన్ని కొనియాడారు.

ఉత్తమ ప్రదర్శనగా 'మద్యంలో మానవుడు'

యిమ్మడి లింగయ్య నరోజిని మెమోరియల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటికల పోటీల్లో విజయవాడ కళాచైతన్య వారి 'మద్యంలో మానవుడు' ఉత్తమ ప్రదర్శన బహుమతిని గెలుచుకొంది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా ఈపు అప్పలస్వామి స్మారక ట్రస్టు విజయనగరం వారి 'ఎనిమిదో అడుగు' గెలుచుకొంది. ఉత్తమ నటుడిగా సుమధుర కళానికేతన్ విజయవాడ వారి 'మా ఇంటికి రండి' నాటికలోని రాంబాబు పాత్రధారి వి.వి.ఎన్.పాత్రుడు, ఉత్తమ నటిగా 'చావకూడదు' నాటిక పేషెంట్ పాత్రధారి కె.రాజ్యం, ఉత్తమ హాస్యనటుడిగా 'మా ఇంటికి రండి' నాటికలోని డాక్టరు పాత్రధారి విజయభాస్కరశర్మ, ఉత్తమ ప్రతినాయకుడిగా వందేమాతరం' నాటికలోని పట్టాభి పాత్రధారి వరప్రసాద్, ఉత్తమ విశిష్ట నటనకు గాను 'ఎనిమిదో అడుగు' నాటికలోని ఈపు విజయకుమార్ తదితరులు వ్యక్తిగత బహుమతులను అందుకున్నారు. ✥

"ఓం...హ్రీం .. హైం... బుష్హా....మ్!!"

యుద్ధం గురించి ఉపన్యసించడానికి జార్జి బుష్ ఓ ప్రైమరీస్కూల్‌కి వెళ్ళాడు. కొద్దిసేపు తన ధోరణిలో ఉపన్యాసం దంచాక పిల్లల్ని తననేమైనా అడగమన్నాట్ట! ఓ చిన్నాడు ఉత్సాహంగా తనడుగుతానన్నట్టు చెయ్యెత్తాడు.

"ఏం పేరు బాబూ నీది?"

"బాబ్"

"ఏమడగాలనుకున్నావూ?"

"మూడు ప్రశ్నలడుగు దామనుకుంటున్నానండీ...

1. ఐక్యరాజ్యసమితి మద్దతు లేదుకదా...మరి ఎలా ఇరాక్‌ను ముట్టడించారు?

2. అల్‌గోరేకి ఎక్కువ ఓట్లొచ్చినా మీరు ప్రెసిడెంట్లా అయ్యారు?

3. ఒసామా బిన్‌లాడెన్‌కి ఏమైంది?" అని ప్రశ్నించాడు.

...అలా ప్రశ్నించాడో లేదో స్కూల్ బ్రేక్ బెల్ మోగింది. బుష్‌గారు ఈ బ్రేక్ అవ్వగానే చెబుతానన్నాడు.

లోపలి బెల్ కొట్టారు.

"ఆ...ఎక్కడున్నాం మనం? ఓహ్...ప్రశ్నలకు బదులుచెప్పుకునే దగ్గర కదూ... ఆల్‌రైట్...ప్రశ్నడిగేది ఎవరు?" అన్నారు బుష్ తన బుసలు తగ్గించి.

ఓ చిన్నారి నేనడుగుతానంటూ చెయ్యెత్తింది.

"నీ పేరేంటమ్మా?"

"శాలీ"

"వెరీగుడ్...కమాన్ క్వశ్చిన్ మీ"

"నేను ఐదు ప్రశ్నలడుగుతాను సర్

1. ఐక్యరాజ్యసమితి మద్దతు లేదుకదా...మరి ఎలా ఇరాక్‌ను ముట్టడించారు?

2. అల్‌గోరేకి ఎక్కువ ఓట్లొచ్చినా మీరు ప్రెసిడెంట్లా అయ్యారు?

3. ఒసామా బిన్‌లాడెన్‌కి ఏమైంది?

4. ఈ స్కూల్ బ్రేక్‌బెల్ 20నిముషాల ముందే ఎందుకు మోగింది?

5. మా క్లాస్‌మేట్ బాబ్ ఏమయ్యాడు?"

"..............!!!!!"

జవాబు చెప్పని బుష్‌ని చూస్తే ఈపాటికి ప్రపంచానికి అర్థమైపోయుంటుంది.

(అమెరికా నుంచి వచ్చిన ఇ-మెయిల్ జోక్‌కి అనువాదం...శంకర్)

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

డిక్లరేషన్ దావా వేయండి

నా వయస్సు కన్నా అయిదు సంవత్సరాలు ఎక్కువగా స్కూల్, కాలేజి రికార్డులలో రాయబడింది. (అంటే నా పుట్టిన సంవత్సరం 1986 కాని 1981 అని రాయబడింది). నా వయస్సు తగ్గించడం గురించి మా సార్లను అడిగితే వారు అడ్వకేట్‌ను కలవాల్సిందిగా నాకు సలహా ఇచ్చారు. సరేనని మా గ్రామంలోని అడ్వకేట్ దగ్గరికి నాకు 10వ తరగతి పూర్తవగానే కలిశాను. అతడు కోర్టు ఫీజు రు.2000ల వరకు అవుతుందన్నారు. కాని రు.1500 ఇవ్వమంటే నేను ఇచ్చాను. నా వయస్సు తగ్గించడానికి మూడు నెలల సమయం పడుతుందని అన్నారు. కాని ఇప్పటివరకు కూడా రాలేదు. అడ్వకేట్‌ను అడిగినప్పుడల్లా 1 నెల రోజుల తర్వాత కలువు అంటూ రెండు సంవత్సరాలు గడిపారు. ఇప్పుడు ఇంటర్ పూర్తి అయి నేను హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీలో చేరాను. అయినా ఇంకా కాలేదు. నా ఫ్యూచర్ ప్లాన్ సివిల్స్ గ్రూప్-1, గ్రూప్-2 రాయాలనుకుంటున్నాను. దాని గురించి వయస్సు తగ్గించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతోంది. నేను ఆ అడ్వకేట్‌ను కచ్చితంగా అడగలేకపోతున్నాను. ఎందుకంటే నాకు కోర్ట్ రూల్స్ తెలియవు కదా! వయస్సు తగ్గించడానికి ఇంత సమయం పడుతుందా? లేదా? తెలుపగలరు.

- ఒక పాఠకుడు

మీరు మీ అడ్వకేట్‌ని కలిశారు. అతను కేసు వేశాడా, లేదా, ఏం జరిగింది మీరు చెప్పలేకపోతున్నారు. మీరు జిల్లా కలెక్టర్‌ని, ఎడ్యుకేషన్ ఆఫీసర్ని ప్రతివాదిగా చేస్తూ డిక్లరేషన్ దావా వేయాల్సి ఉంటుంది. అది మీ అడ్వకేట్ వేసి ఉంటే దాని ఫలితంగా కోసం అడగండి. దానికి ఇంత సమయం అని లేదు. చాలా వరకు మూడు సంవత్సరాలలోపు అయిపోతుంది. మీ అడ్వకేట్‌ని అడిగి కేసు వివరాలు తెలుసుకోండి.

మా అమ్మ ఉద్యోగం నాకొస్తుందా?

మా తండ్రిగారైన ఎస్.అబ్దుల్ షుకూర్‌సాబ్‌గారు 10-05-1995లో ఆంధ్ర పోలీస్‌గా పనిచేస్తూ అనారోగ్య కారణంగా చనిపోయారు. వారికి ఇంకా 11 సంవత్సరాలు సర్వీస్ వుంది. అప్పటికి నా వయస్సు 13 సంవత్సరాలు. నేను మైనరు. అందుకు గాను మా అమ్మకు ఆ తర్వాత ఐ.సి.డి.ఎస్. ఆఫీస్ నందు అటెండర్ పోస్ట్ వచ్చింది. "మాకు సరైన గైడెన్స్ ఇచ్చేవారు లేక మా అమ్మకు ఉద్యోగం ఇప్పించవలసి వచ్చింది. అప్పట్లో నేను మైనరు. కాని నేను మేజరు అయిన తర్వాత అమ్మకు ఇచ్చిన ఉద్యోగం నాకు బదిలీ చేయవచ్చు అని చాలా మంది గైడెన్స్ ఇచ్చారు. అందుకు అమ్మ, నేను అందరం ఒప్పుకున్నాం. కాని ఇప్పుడు ఆ విధంగా బదిలీలు జరగవు అని ఎవరినైనా అడిగితే ఈ విధంగా అంటున్నారు. అమ్మకు ఉద్యోగం వచ్చినపుడు కాని ఉద్యోగంలో చేరే ముందు గాని నేను మేజర్ అయినప్పుడు అమ్మ ఉద్యోగం నాకు ఇవ్వవలెనని ఎవరికి, ఎప్పుడు, ఎక్కడ దరఖాస్తు చేసుకోలేదు. మా అమ్మ డేట్ ఆఫ్ బర్త్ 01-07-1956 అమ్మకు ప్రస్తుతం 48 సంవత్సరాలు. అమ్మ 11-07-1997వ సంవత్సరంలో ఉద్యోగంలో చేరింది. ఇప్పుడు కూడా ఉద్యోగం చేయుచున్నది. నా వయస్సు 22 సంవత్సరాలు నిండి 23వ సంవత్సరంలో అడుగు పెట్టుటకు చేరువులో వున్నాను. నేను టెన్త్ క్లాస్‌లో సెకండ్ క్లాస్‌లో పాసయ్యాను. ఇంటర్ తప్పాను. మా అమ్మ వాలంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధంగా వుంది. ఎటువంటి ఆటంకం లేదు. మా నాన్నగారి ఉద్యోగం లేక అమ్మ యొక్క ఉద్యోగం నాకు వచ్చే మార్గంఏదైనా వుంటే దయచేసి తెలుపగలరు.

- ఎస్.పాషావలి, అనంతపురం జిల్లా

కాంపెన్‌సేటరీ గ్రౌండ్ కింద మీ అమ్మగారికి ఉద్యోగం ఇచ్చారు. మీరు అప్పుడు మైనర్. ఇప్పుడు మేజర్ కాబట్టి మీకు ఆ ఉద్యోగం ఇవ్వడం కుదరదు. కుటుంబ పోషణ భారం చేసే వ్యక్తి చనిపోయినప్పుడు సత్వర భుక్తి కోసం ఇచ్చేదే కాని, అలాంటి నియామకాలు కుటుంబ సభ్యుల్లో అర్హతను బట్టి ఉద్యోగికి చనిపోయిన వెంటనే ఇస్తారు. అది ఒక్కరికే వర్తిస్తుంది. కాని మళ్ళీ మీకు ఉద్యోగం ఇవ్వడం జరగదు. ఇప్పుడు మీ అమ్మగారి ఉద్యోగం తాను ఒప్పుకొన్నా మీకు రాదు.

ఎల్.పి.సెట్‌లో సీటు

నాకు ఎల్.పి.సెట్‌లో 957 స్టేట్ ర్యాంక్, 376 ఏరియా ర్యాంక్ వచ్చినది.నాకు సీటు వచ్చే అవకాశం 50% అంటున్నారు. కౌన్సిలింగ్ నవంబర్ 1వ తేదీ. ఈ కౌన్సిలింగ్ అయ్యేలోపుగా బి.సి.-ఇ ముస్లిం రిజర్వేషన్ ఏమైనా వచ్చే అవకాశం ఉందా? అలా వస్తే నాకు సీటు గ్యారంటీగా వస్తుంది. ఎమ్.సెట్‌లో మెడికల్ విభాగానికి చెంది బి.సి.-ఇ క్రింది కొన్నిసీట్లు పెండింగ్‌లో ఉంచారని తెలిసినది. అదే మాదిరిగా ఎల్.పి.సెట్‌లో కేటాయిస్తారా? అలా కేటాయించేలా చెయ్యాలంటే కోర్టును ఆశ్రయించాలా? ఏం చెయ్యాలో సలహా ఇవ్వండి. నేను (షేక్ షంషాద్) ఓ.సి. క్యాండేట్, ఫిమేల్. నేను రాసిన ఎగ్జామ్ ఎల్.పి.సెట్ - తెలుగు పండిట్.

- షేక్ శంషాద్, బుధవారపేట్, కర్నూలు.

ప్రస్తుతం నవంబర్ 1 వరకు ముస్లిం రిజర్వేషన్ విషయం తేలదు. హైకోర్టు ధర్మాసనం ముస్లిం రిజర్వేషన్ల జి.ఓ.ను తప్పు పట్టింది. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలి. అసెంబ్లీ ఇప్పట్లో సమావేశం అవ్వదు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం తీసుకునే చర్యను బట్టి ఉంటుంది. బిల్లు ఆమోదం పొందినా ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ అవుతుంది కాని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ కాకపోవచ్చు. ఈ విద్యా సంవత్సరంలో అలా జరగకపోవచ్చు. కోర్టుకు వెళ్లినా ఫలితం ఉండకపోవచ్చు.

గోల్డెన్ బర్ఫీ

కావలసిన వస్తువులు:

శనగపిండి	:	ఒక గ్లాసు
పంచదార	:	రెండున్నర గ్లాసులు
పాలు	:	ఒక గ్లాసు
కొబ్బరికోరు	:	ఒక గ్లాసు
నెయ్యి	:	ఒక గ్లాసు
జీడిపప్పు	:	తగినన్ని
ఏలకులు	:	పది

తయారుచేసే విధానం:

కొద్దిగా నెయ్యి వేసి జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. రెండు స్పూన్లు నెయ్యి వేసి కొబ్బరికోరు కూడా వేయించుకోవాలి. తరువాత శనగపిండి కూడా రెండు స్పూన్లు నెయ్యి వేసి దోరగా వేయించాలి. చల్లారిన తరువాత శనగపిండి, పాలు, పంచదార, కొబ్బరికోరు, మిగిలిన నెయ్యి వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. తరువాత స్టౌమీద అడుగు మందంగా ఉన్న గిన్నెలో ఈ మిశ్రమాన్ని పోసి సన్నని సెగమీద ఉడకనివ్వాలి. అడుగు అంటకుండా కలుపుతూ ఉండాలి. చివరలో ఏలకుల పొడి వేసి కొంచెం గట్టిగా అవగానే దించాలి. వెడల్పు పళ్ళానికి నెయ్యి రాసి మిశ్రమాన్ని ప్లేట్‌లోకి పోయాలి. చేతికి నెయ్యి రాసుకొని చదరంగా చేయాలి. పైన జీడిపప్పు గుచ్చి అలంకరించాలి. వీటిని ముక్కలుగా కోసుకోవాలి. ఇది వారం, పదిరోజులు నిల్వ ఉంటుంది.

మీఠా మాలతి

కావలసిన వస్తువులు:

మైదాపిండి	:	ఒక కప్పు
పంచదార	:	అరకప్పు
డాల్డా	:	రెండు వందల గ్రాములు
యాలకులు	:	ఐదు



తయారుచేసే విధానం:

మైదాలో ఒక చెంచా డాల్డా ఫేసి నీళ్ళు కలిపి ముద్దగా చెయ్యాలి. అప్పడాల పీట సాయంతో కొంచెం దళసరిగా పూరీలుగా చెయ్యాలి. తర్వాత మనకు నచ్చిన షేపులో చాకుతో కొయ్యాలి. ఈ ముక్కలను డాల్డాలో వేయించాలి. పంచదార పాకం పట్టాలి. ఈ పాకం అంత ముదురుపాకం కాకుండా అంత లేతపాకం కాకుండా ఉండేట్టు చూసుకోవాలి. తీగపాకం కంటే కొంచెం ఎక్కువ పాకం తీసినా ఫరవాలేదు. ఈ పాకంలో యాలకుల పొడి కలపాలి. వేయించిన మైదా ముక్కలను పంచదార పాకంలోవేసి బాగా కలపాలి. దీనినే బెల్లంతో కూడా చేసుకోవచ్చు. మైదాకు బదులు రిఫైన్డ్ నూనెను కూడా వాడుకోవచ్చు.

కలం స్నేహం

పేరు : చిప్పాడ సాయిచక్రి
వయసు : 9 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు: టీవీ చూడటం, వైకుంఠపాళి ఆడడం, చదువుకోవడం.
చిరునామా: చిప్పాడ సాయిచక్రి
సనాఫ్ చిప్పాడ
ఉమామహేశ్వరరావు
ఇంటినెం.4-19 పేలెస్‌రోడ్
కురుపాం, విజయనగరంజిల్లా

పేరు : బి.సుస్మితసౌమ్య
వయసు : 17 సం॥
చదువు : జూ॥ఇంటర్
హాబీలు: టీవి చూడటం, ప్రజాశక్తి చదవడం
చిరునామా:
బి.సుస్మితసౌమ్య
డాటరాఫ్ బి.ఆర్.సి.మూర్తి
ఇంటినెం.29-27-44
సూర్యారావుపేట, విజయవాడ.

పేరు : బి. మధుబాబు
వయసు : 16సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు: ప్రజాశక్తి సండే బుక్ చదవడం, క్రికెట్ ఆడడం, వాలీబాల్ ఆడటం
చిరునామా: బి. మధుబాబు
సన్నాఫ్ బజారప్ప, పత్తికొండ,
కర్నూలుజిల్లా

పేరు : చిప్పాడ దాక్షాయణి
వయసు : 6 సం॥
చదువు : 2వ తరగతి
హాబీలు: ఆటలు ఆడటం, సీరియల్స్ చూడటం, అమ్మకి పనుల్లో సాయం చేయడం
చిరునామా: చిప్పాడ దాక్షాయణి
డాటరాఫ్ చిప్పాడ
ఉమామహేశ్వరరావు
ఇంటినెం.4-19 పేలెస్‌రోడ్
కురుపాం, విజయనగరంజిల్లా

పేరు : జీరం వాణీ గణపతిరెడ్డి
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు: కంప్యూటర్, అల్లికలు, పుస్తక పఠనం
చిరునామా: జీరం వాణీ గణపతిరెడ్డి
డాటరాఫ్ కాంతారమేష్,
ఇన్‌స్పెక్టర్, పెద్దబ్రహ్మణవీధి,
టెక్కలి, శ్రీకాకుళంజిల్లా

పేరు : జీరం శ్రీనివాస్‌రెడ్డి
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు: పత్రికలు, పుస్తకాలు చదవటం, టీవీ చూడటం
చిరునామా: జీరం శ్రీనివాస్‌రెడ్డి
సన్నాఫ్ రమేష్‌రెడ్డి, వడ్డివీధి,
సాలూరు, విజయనగరంజిల్లా

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్ కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే... ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.